కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ గురువారం 27 ఫిబ్రవరి 2025
సంపుటి: 14, సంచిక: 327 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam



ఉపాధి కూలీలకు...
ఆరు వేల చొప్పున జమ 2



నేడు తెలంగాణ
ఎమ్మెల్సీ ఎన్నికలు
ఏడు ఉమ్మడి జిల్లాల్లో పోలింగ్ ఏర్పాట్లు 2

# సీఎం రేవంత్‌కు...
# మోడీ సూచనలు

## కేంద్ర పథకాలను తెలంగాణలో అమలు చేయక పోవడంపై ప్రశ్నించిన ప్రధాని




- రాష్ట్రానికి నిధులు సాధించే బాధ్యత కేంద్రం మంత్రులదే
- కేటీఆర్ సన్నిహితుల హత్యలపై అనుమానాలు
- ప్రధాని మోడీని కలిసిన రేవంత్ కీలక ప్రాజెక్టుల పూర్తికి నిధుల కోసం వినతి
- మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై ప్రధాని ఆసక్తి
- మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేస్తే బాగుంటుందని మోడీ అభిప్రాయం
- మూసీ ప్రాజెక్టుపై బీజేపీ నేతలను ఇరుక్కుని పెట్టిన ప్రధాని

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్)** హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా, చేపట్టిన పలు కీలక ప్రాజెక్టులకు కేంద్ర సహాయం, నిధులు త్వరితగతిన సాధించడమే లక్ష్యంగా ఇవాళ సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటన జరిగింది. ప్రధాని మోడీని కలిసిన రేవంత్ 5 కీలక ప్రాజెక్టులపై ప్రధానితో

**హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2, రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్వే, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, సెమీ కండక్టర్ మిషన్‌పై ప్రధానితో చర్చ**

కూలంకషంగా చర్చించారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2, రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్వే, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, సెమీ కండక్టర్ మిషన్‌పై ప్రధాని మోడీతో చర్చించారు. అయితే మూసి పునరుజ్జీవ ప్రాజెక్టుపై తెలంగాణ బీజెపి నేతల్లో భిన్నాభిప్రాయాలు ఉన్న సంగతి తెలిసిందే. రేవంత్ మాత్రం మోడీ ఈ ప్రాజెక్టుపై ఆసక్తిగా ఉన్నారని, త్వరగా పూర్తిచేస్తే బాగుంటుందని కూడా అభిప్రాయపడ్డారని సీఎం రేవంత్ చెప్పడం ఇప్పుడు తెలంగాణ బీజేపి నేతలని ఇరుకున పెట్టినట్లు అయింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఐదు అంశాలపై ప్రధానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు అండగా నిలవాలని ప్రధానిని సీఎం కోరారు. తెలంగాణకు చెందిన 5 కీలక అంశాలు, ప్రాజెక్టులపై ప్రధాని మోడీ, సీఎం రేవంత్ ల మధ్య ఈ చర్చ జరిగింది. అందులో ఒకటి తెలంగాణ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన రూ.24 వేల కోట్ల వ్యయమయ్యే ..మిగతా 2లో



## సూపర్ సిక్స్ హామీలన్నీ
# అమలు చేస్తాం

### వెంటిలేటర్ పైనుంచి బయట పడుతున్నాం
### బడులు తెరిచే నాటికి టీచర్ పోస్టుల భర్తీ
### 2047కు ముందే వికసిత్ ఏపీ లక్ష్యాలు సాధిస్తాం
### అసెంబ్లీలో సీఎం చంద్రబాబు
### గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సమాధానం

**అమరావతి, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** 'వెంటిలేటర్‌పై ఉండే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని, రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వ సాయంతో ఇప్పుడిప్పుడే బయటకు తెస్తున్నాం. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని అమలు చేస్తాం. చిత్తశుద్ధితో కష్టపడి మాట నిలబెట్టుకుంటాం. రాష్ట్రాన్ని పునర్నిర్మించడానికి డబుల్ ఇంజిన్ సర్కార్ ఉండాలన్న లక్ష్యంతో తెలుగుదేశం, జనసేన, భాజపా కలిశాయి. విజయం సాధించాయి. ప్రధాని సకాలంలో స్పందించి అన్నివిధాలా సహకరించారు. ఆ సహకారం లేకపోతే చాలా ఇబ్బందుల్లో పడేవాళ్లం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాక అమలవుతున్న హామీలు, సూపర్ సిక్స్‌లోని మిగతా పథకాల అమలుకు చేపట్టిన చర్యలను ముఖ్యమంత్రి శాసనసభలో వివరించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు సమాధానమిస్తూ, సభలో మంగళవారం సాయంత్రం ముఖ్యమంత్రి మాట్లాడారు. మే నెలలోనే 'తల్లికి వందనం' ఇవ్వబోతున్నామని, ..మిగతా 2లో





## ఉపాధి కూలీలకు... ఆరు వేల చొప్పున జమ

హైదరాబాద్ ఫిబ్రవరి26(నిఘా న్యూస్) తెలంగాణలో ఉపాధి కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను విడుదల చేసింది ప్రభుత్వం. ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నిధులు జమ అయ్యాయి. జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రతి మండలంలోని ఒక పైలెట్ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కూలీల ఖాతాల్లో ప్రభుత్వం నిధులను జమ చేసింది. మొత్తం 18,180 మందికి 6 వేల చొప్పున జమ అయ్యాయి. అయితే ఆ తర్వాత మండలి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిలిచి పోయింది. కానీ ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. మంత్రి వినతిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ క్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ రెండు జిల్లాల్లో 66,240 మంది ఉపాధి కూలీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించింది సర్కార్. 66,640 మంది కూలీల ఖాతాల్లో రూ.39.74 కోట్లు జమ అయ్యాయి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా ఇప్పటివరకు మొత్తం 83,420 మంది ఉపాధి కూలీలకు రూ.50.65 కోట్లను తెలంగాణ ప్రభుత్వం చెల్లించింది. ఎన్నికల కోడ్ ముగియగానే లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించనుంది సర్కార్. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రెక్కల కష్టాన్ని నమ్ముకున్న ఉపాధి కూలీలకు పెద్దదిక్కుగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తోంది. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఉపాధి కూలీలకు ఆర్థిక చేయుత కల్పిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఒక సీజన్‌కు ఆరు వేల రూపాయలు చొప్పున కూలీలకు భరోసా కల్పిస్తోంది. డీబీటీ పద్ధతిలో ఉపాధి కూలీల ఖాతాల్లోకి నేరుగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ప్రభుత్వం జమ చేస్తోంది.

## సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తాం

మొదటి పేజీ తరువాయి...

అన్నదాతా సుఖీభవతో పాటు టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని వెల్లడించారు. 'వికసిత్ ఆంధ్రప్రదేశ్ విజన్-2047 లక్ష్యం ఎప్పటికో కాదు. ఆ విజన్ అమలుచేస్తూ ఇప్పటి నుంచే ఫలితాలు సాధించడం మా లక్ష్యం. ఈ ఏడాది వృద్ధి రేటు బాగుంది. రూ.18,401 కోట్ల అదనపు సంపద వచ్చే అవకాశముంది. ఏటా 15% వృద్ధి సాధిస్తే ఈ ఏడాదితో కలిపి వచ్చే ఐదేళ్లలో రూ.1,38,700 కోట్ల అదనపు సొమ్ము వస్తుంది. ఈ సంపదనంతా సంక్షేమానికే ఖర్చు చేస్తాం. అభివృద్ధి, సంక్షేమాల మేళవింపు అంటే ఇదే'నని చంద్రబాబు గణాంకాలతో సహా వివరించారు.

### హామీల అమలుకు ఇదీ షెడ్యూలు

వేసవి సెలవుల తర్వాత పాఠశాలలు తెరిచే నాటికి డీఎస్సీ ద్వారా 16,384 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తాం.

మే నెలలో తల్లికి వందనం డబ్బులు జమచేస్తాం. చదువుకునే పిల్లలు ఎందరున్నా, అందరికీ సొమ్ములు ఇస్తాం.

అన్నదాతా సుఖీభవ కింద ప్రతి రైతుకు రూ.20 వేలు ఇస్తాం. కేంద్రమిచ్చే రూ.6,000కు రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.14 వేలు జత చేసి అందజేస్తాం.

మత్స్యకారులకు ఏటా చేపల వేటకు విరామానికి ముందే రూ.20 వేల చొప్పున ఇస్తాం.

త్వరలో నిరుద్యోగ భృతి రూ.3,000 ఇస్తాం.

ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయ్యే సందర్భంగా జూన్ 12న 5 లక్షల ఇళ్లు కట్టి పేదలకు అందజేస్తాం.

ఇవన్నీ చేశాం

వృద్ధాప్య పింఛన్లు రూ.3,000 నుంచి ఒకేసారి రూ.4,000కు పెంచాం. దివ్యాంగులకు 6,000, లెప్రసీ, డయాలసిస్ రోగులకు రూ.10 వేలు, మంచం దిగలేని వారికి రూ.15 వేల చొప్పున ఇస్తున్నాం. ఏటా 64 లక్షల మందికి సామాజిక పింఛన్ల రూపేణా రూ.33 వేల కోట్లు వెచ్చిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదే.

ఉద్యోగులకు జీతాలు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పింఛన్లను మొదటి తేదీనే ఇస్తున్నాం

204 అన్న క్యాంటీన్లు మళ్లీ ప్రారంభించాం.

దీపం కింద ఏటా 3 ఉచిత సిలిండర్లు ఇస్తామన్న హామీ మేరకు ఇప్పటికే ఒకటి ఇవ్వగా, మిగిలినవి ఇస్తాం. దీనిపై రూ.2,684 కోట్లు వెచ్చిస్తున్నాం. ఈ పథకం కింద కోటి కుటుంబాలు రిజిస్టర్ చేసుకోగా, 93 లక్షల మందికి అమలు చేశాం.

### ఇవీ డబుల్ ఇంజిన్ ప్రయోజనాలు

కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలే ఉన్నందున ఉత్పత్తి విలువలో అదనపు ప్రయోజనం సాధించాం. 2023-24లో రాష్ట్రంలో వృద్ధిరేటు 8.6% ఉండగా, ఈ ఏడాది 12.94%గా ఉండబోతోంది. ఫలితంగా రూ.62 వేల కోట్లు అదనపు సంపద వస్తుంది. గత ఆర్థిక సంవత్సరంలో మాదిరిగా 8.6% వృద్ధి మాత్రమే ఉంటే రూ.15.44 లక్షల కోట్ల ఉత్పత్తి వచ్చేది. వృద్ధి పెరిగి రూ.16.06 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తులు సాధించాం. అసాధ్యమనుకున్న నాలుగైదు ముఖ్య పనులను ఎన్డీయే ప్రభుత్వం 8 నెలల్లోనే సుసాధ్యం చేసింది. విశాఖ ఉక్కుకు ఆర్థిక ప్యాకేజీ, రైల్వే జోన్ ఏర్పాటు, పోలవరం ప్రాజెక్టుకు నిధులు వీటిలో కొన్ని.మిర్చి క్వింటాలుకు రూ.11,750 చొప్పున ఇచ్చేందుకు కేంద్రం ముందుకొచ్చింది. వేరే రాష్ట్రాల నుంచి కూడా మిరప వస్తోంది. మార్కెట్ జోక్యం వల్ల మన రాష్ట్ర రైతులకు మేలు జరిగేలా కేంద్రంతో మాట్లాడుతున్నా. రైతు వారీగా పండించే ఈ-పంట ఆధారంగా చేసుకుని సబ్సిడీ ఇవ్వొచ్చేమో ఆలోచిస్తున్నాం. ఏ రైతూ ఆందోళన చెందకుండా ఆదుకుంటాం. రైతుల కోసం రూ.100 కోట్లతో నిధి పెడతాం.

## ప్రాణాలు మింగిన గోదావరి స్నానం

### మహాశివరాత్రి రోజుగోదావరిలో స్నానానికి దిగి ఐదుగురి గల్లంతు

కాకినాడ ఫిబ్రవరి 26(నిఘా న్యూస్) మహాశివరాత్రి రోజు తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం తాడిపూడిలో విషాదం చోటుచేసుకుంది. గోదావరిలో స్నానానికి దిగి ఐదుగురు యువకులు మృతి చెందారు. మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 11 మంది యువకులు గోదావరిలో స్నానం చేసేందుకు వెళ్లారు. నదిలో లోతుగా ఉన్న ప్రదేశాన్ని గుర్తించకపోవడంతో వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగి పోయారు.

# వేములవాడలో శివరాత్రి సందడి



వేములవాడ, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచే రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోడె మొక్కులు సమర్పించుకుని.. రాజన్న దర్శనం చేసుకున్నారు. శివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సందర్శించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. రాజన్న దర్శనం అనంతరం బండి సంజయ్ విరీడియాతో మాట్లాడుతూ 'మహా శివరాత్రి సందర్భంగా రాజన్నను దర్శనం చేసుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. దక్షిణ కాశీగా పిలువబడే రాజన్న ఆలయానికి వివిధ రాష్ట్రాలు, దేశాల నుండి కూడా భక్తులు వస్తున్నారు. రాజన్న ఆలయం మోస్ట్ పవర్ ఫుల్. దేశ ప్రధాని వేములవాడ రాజన్నను దర్శనం చేసుకున్నారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా ఒక చర్చ కొనసాగుతుంది. ప్రధాని దర్శనం నుండి దేశ ప్రజలు కూడా వేములవాడకి వెళ్లానుకుంటు న్నారు. మహాశివరాత్రి ఏర్పాట్లు చాలా బాగున్నాయి. ఈఓ, సిబ్బంది, సేవ సంస్థలను అభినందిస్తు న్నాను. ఇదే స్ఫూర్తితో చివరివరకు భక్తులకు సౌకర్యాలు కొనసాగించాలని సూచించారు. వేములవాడ రాజన్న ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. భక్తులు ప్రధాన ఆలయంలో గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోంది. దాంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అర్ధరాత్రి నుంచే క్యూలో 6 గంటల పాటు వేచి ఉన్నప్పటికీ దర్శనం కాలేదని, ప్రధాన ఆలయంలోకి అనుమతించలేదని కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం కాకుండానే శిఖర దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. వీఐపీలు, అధికారులు అధిక సంఖ్యలో బంధువులకు నేరుగా దర్శనం చేయిస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి దర్శనం కోసం భక్తులు తరలి వచ్చారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనాలను అందించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామి వారి దీవెనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

# సీఎం రేవంత్‌కు మోడీ సూచనలు

మొదటి పేజీ తరువాయి...

హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 ప్రాజెక్టు కాగా, రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్వే, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, సెమీ కండక్టర్ మిషన్‌లు చర్చలో ఇతర ప్రధాన అంశాలుగా ఉన్నాయి. ఆర్ ఆర్ ఆర్ దక్షిణ భాగాన్ని మంజూరు చేయాలని, మూసి పునర్జీవ ప్రాజెక్టుకు నిధులు ఇవ్వాలని, రీజినల్ రింగ్ రైల్, డ్రైపోర్టు మంజూరు చేయండని, సెమీ కండక్టర్ మిషన్ కు అనుమతించాలని కోరారు. ఈ అంశాలపై ప్రధానంగా ప్రధానితో చర్చించిన రేవంత్ రెడ్డి మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేస్తే బాగుంటుందని మోడీ అభిప్రాయపడినట్లు చెప్పారు. మోదీ ఈ ప్రాజెక్టు విషయంలో సానుకూలంగా ఉన్నారన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు బీజేపీ తెలంగాణ నేతల్ని ఇరుకున పెట్టేస్తున్నాయి.

ఒకవైపు బీఆర్ఎస్ నేతలు పూర్తిగా మూసి ప్రాజెక్టుని వ్యతిరేకిస్తుంటే, మరోవైపు తెలంగాణ బీజేపి కీలక నేతలు సైతం బీఆర్ఎస్ తో గొంతు కలిపి మాట్లాడుతున్నారు. రాష్ట్ర బీజేపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి మూసి పునర్జీవ ప్రాజెక్టుకు విరుద్ధంగా మూసి పరివాహక ప్రాంతంలో బస్తీ నిద్ర కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. ఇక కేంద్ర మంత్రి బండి సంజయ్ అయితే మూసి పునరుజ్జీవ ప్రాజెక్టు పెద్ద స్కాం అనేసారు. ఈ ప్రాజెక్టును రేవంత్ సర్కార్ ఏటీఎంగా మార్చుకుందని కూడా విమర్శించారు. హైదరాబాద్ లో అభివృద్ధిలో భాగంగా, చేపట్టిన పలు కీలక ప్రాజెక్టులకు కేంద్ర సహాయం, నిధులు త్వరితగతిన సాధించడమే లక్ష్యంగా ఇవాళ సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటన జరిగింది. ప్రధాని మోడీని కలిసిన రేవంత్ 5 కీలక ప్రాజెక్టులపై ప్రధానితో కూలంకషంగా చర్చించారు. అయితే మూసి పునరుజ్జీవ ప్రాజెక్టుపై తెలంగాణ బీజెపి నేతల్లో భిన్నాభిప్రాయాలు ఉన్న సంగతి తెలిసిందే. రేవంత్ మాత్రం మోడీ ఈ ప్రాజెక్టుపై ఆసక్తిగా ఉన్నారని, త్వరగా పూర్తిచేస్తే బాగుంటుందని కూడా అభిప్రాయపడ్డారని సీఎం రేవంత్ చెప్పడం ఇప్పుడు తెలంగాణ బీజేపి నేతలని ఇరుకున పెట్టినట్లు అయింది.

ఒకవైపు బీఆర్ఎస్ నేతలు పూర్తిగా మూసి ప్రాజెక్టుని వ్యతిరేకిస్తుంటే, మరోవైపు తెలంగాణ బీజేపి కీలక నేతలు సైతం బీఆర్ఎస్ తో గొంతు కలిపి మాట్లాడుతున్నారు. రాష్ట్ర బీజేపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి మూసి పునర్జీవ ప్రాజెక్టుకు విరుద్ధంగా.. మూసి పరివాహక ప్రాంతంలో బస్తీ నిద్ర కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. ఇక కేంద్ర మంత్రి బండి సంజయ్ అయితే మూసి పునరుజ్జీవ ప్రాజెక్టు పెద్ద స్కాం అనేసారు. ఈ ప్రాజెక్టును రేవంత్ సర్కార్ ఏటీఎంగా మార్చుకుందని కూడా విమర్శించారు. తెలంగాణ బీజేపి నేతల స్టాండ్ ఇలా ఉంటే.. అందుకు విరుద్ధంగా ప్రధాని మోడీని తాను ఒప్పించినట్లుగా రేవంత్ వ్యాఖ్యానించడం సంచలనంగా మారుతుంది. సాక్షాత్తు ప్రధాని మోడీనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు కనుక.. ఇక విమర్శలు చేయడం మాని మూసి పునరుజ్జీవ ప్రాజెక్టుతో సహా ఈ 5 కీలక ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు సాధించాల్సిన బాధ్యత కేంద్రమంత్రులు



కిషన్ రెడ్డి, బండి సంజయ్‌దే అంటూ రేవంత్ సవాల్ విసిరారు.

### నిధులు సాధించాల్సిన బాధ్యత వారిదే.. సీఎం..

ఒకవైపు బీఆర్ఎస్ నేతలు పూర్తిగా మూసి ప్రాజెక్టుని వ్యతిరేకిస్తుంటే, మరోవైపు తెలంగాణ బీజేపి కీలక నేతలు సైతం బీఆర్ఎస్ తో గొంతు కలిపి మాట్లాడుతున్నారు. రాష్ట్ర బీజేపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి మూసి పునర్జీవ ప్రాజెక్టుకు విరుద్ధంగా.. మూసి పరివాహక ప్రాంతంలో బస్తీ నిద్ర కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. ఇక కేంద్ర మంత్రి బండి సంజయ్ అయితే మూసి పునరుజ్జీవ ప్రాజెక్టు పెద్ద స్కాం అనేసారు. ఈ ప్రాజెక్టును రేవంత్ సర్కార్ ఏటీఎంగా మార్చుకుందని కూడా విమర్శించారు. తెలంగాణ బీజేపి నేతల స్టాండ్ ఇలా ఉంటే.. అందుకు విరుద్ధంగా ప్రధాని మోడీని తాను ఒప్పించినట్లుగా రేవంత్ వ్యాఖ్యానించడం సంచలనంగా మారుతుంది. సాక్షాత్తు ప్రధాని మోడీనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు కనుక.. ఇక విమర్శలు చేయడం మాని మూసి పునరుజ్జీవ ప్రాజెక్టుతో సహా.. ఈ 5 కీలక ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు సాధించాల్సిన బాధ్యత.. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌దే అంటూ రేవంత్ సవాల్ విసిరారు. మరో వైపు ప్రధాని మోడీని కలిసిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి జర్నలిస్టులతో చేసిన చిట్‌చాట్ సంచలనంగా మారుతుంది. ఈ చిట్ చాట్ లో కేటీఆర్‌పై సంచలన ఆరోపణలు చేశారు సీఎం రేవంత్. దుబాయ్‌లో మృతిచెందిన సినీ నిర్మాత కేదార్.కేటీఆర్‌కు సన్నిహితుడు, వ్యాపార భాగస్వామి అన్నారు రేవంత్ రెడ్డి. కాళేశ్వరంపై న్యాయస్థానంలో పోరాడుతున్న రామలింగమూర్తి, కాలేశ్వరం కేసు వాదించిన న్యాయవాది సంజీవరెడ్డి, ఇప్పుడు కేటీఆర్ బిజినెస్ పార్ట్‌నర్ కేదార్.. ఈ ముగ్గురివీ అనుమానాస్పద మరణాలే అన్నారు రేవంత్ రెడ్డి. కేదార్, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అత్యంత సన్నిహితులనీ, ఎస్ ఎల్ బి సి టన్నెల్ ఘటనకు బీఆర్ఎస్ వైఫల్యమే కారణమనీ ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యంతోనే ప్రమాదం చోటు చేసుకుందన్నారు. కాళేశ్వరం వలె ఎస్ ఎల్ బీసీ లో లక్షల కోట్లు రావని నిర్లక్ష్యం చేశారన్నారు. బీఆర్ఎస్ నేతలపై అవినీతి ఆరోపణల కేసుల్లో ఈడీ దర్యాప్తు జరగాలనీ, కానీ ఈడీ ఎందుకు వెనకడుగు వేస్తోంది అని ప్రశ్నించారు.

## నేడు తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు

### ఏడు ఉమ్మడి జిల్లాల్లో పోలింగ్ ఏర్పాట్లు

హైదరాబాద్ ఫిబ్రవరి 26(నిఘా న్యూస్) తెలంగాణలో 27న జరుగనున్న గ్రాడ్యుయేట్, టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం ఈ ఎన్నికలు జరుగనున్నాయి. 7 ఉమ్మడి జిల్లాల్లో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది ఎన్నికల సంఘం. ఈ క్రమంలో పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి. అనంతరం విరీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు ఇలా త్రిపాఠి. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పాత 3 జిల్లాలు, కొత్తగా ఏర్పడ్డ 12 జిల్లాల అధికారుల కోఆర్డినేషన్ బాగుందని వివరించారు. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేస్తామని అన్నారు. సుమారు రెండు వేల మంది సిబ్బందితో ఎన్నికలు నిర్వహణ జరుగుతుందని అన్నారు. త్రిపాఠి.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 25,797 మంది ఓటర్లు ఉండగా, 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ క్యామ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తామని అన్నారు. దాదాపు 1,100 మందిని ఎన్నికల నిర్వహణ కోసం కేవలం పోలింగ్ కేంద్రాల్లోనే ఏర్పాటు చేశామని అన్నారు.విద్యావంతుల్కైన ఉపాధ్యాయులు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. త్రిపాఠి. ఇలా త్రిపాఠితో పాటు పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడూతూ దాదాపు వేయి మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు బస్సుల్లో వెళ్లేటప్పటి నుంచి తిరిగి రిసెప్షన్ సెంటర్‌కు వచ్చే వరకు పోలీసుల భద్రత ఉంటుందని అన్నారు.వాహనం వెంట సెక్యూరిటీ కూడా నల్లగొండ జిల్లా పోలీసులే ఉంటారని తెలిపారు. బయటి జిల్లాల నుంచి బ్యాలెట్ పేపర్లను తరలించేటప్పుడు జిపిఎస్ సిస్టం పరిశీలిస్తూ సెక్యూరిటీ ద్వారా తీసుకొస్తామని తెలిపారు. పోలింగ్ అనంతరం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు సంబంధించిన అన్ని బ్యాలెట్ బాక్సులను నల్లగొండలోని రిసెప్షన్ సెంటర్‌కు తీసుకొస్తామని, ఆ తర్వాత అక్కడే ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల్లో పొలిటికల్ ప్రజాప్రతినిధుల సమక్షంలో భద్రపరుస్తామని అన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని అన్నారు ఎస్పీ శరత్ చంద్ర పవార్.

# పారదర్శక పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

విజయవాడ ఫిబ్రవరి 26(నిఘా న్యూస్) కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను తావులేకుండా, పారదర్శకంగా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గరంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ లక్ష్మీశ సందర్శించి, పక్రియను పరిశీలించారు. చెక్ లిస్ట్ ప్రకారం సామగ్రి అందుతోందో లేదో చూశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 112 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ప్రిసైడిరగ్, సహాయ ప్రిసైడిరగ్, ఇతర ప్రిసైడిరగ్ అధికారులకు విజయవాడ, తిరువూరు, నందిగామలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇతర పోలింగ్ మెటీరియల్‌ను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ మెటీరియల్‌కు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది లేదని.. 18 రూట్లలో సిబ్బందిని, మెటీరియల్‌ను తరలించేందుకు వాహనాలు, భద్రతా సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. 78,063 మంది ఓటర్లు ఉన్నారని, ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో 450 మంది పోలీసు సిబ్బందితో పాటు తక్షణ స్పందన బృందాలు అందుబాటులో ఉంటాయన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతోనూ ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి, సందేహాలను నివృత్తి చేసినట్లు తెలిపారు. అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్‌క్యాస్టింగ్‌తో పాటు మైక్రో అబ్జర్వర్లు ఉంటారని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడిరచారు. పోలింగ్ స్టేషన్లలోని పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ సజావుగా పోలింగ్ జరిగేలా చూడటం జరుగుతుందన్నారు. ఈవీఎం కాకుండా బ్యాలెట్ పేపర్‌తో ఎన్నిక జరగనున్నందున సిబ్బందికి రెండుదశల్లో పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ల నిర్వహణపై సమగ్ర శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పటిష్ట భద్రతతో బ్యాలెట్ బాక్సులను స్టాం÷%-%రగ్ రూమ్‌లకు చేర్చడం జరుగుతుందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు జిల్లాలో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు విరీడియా కీలక భాగస్వామ్యం అందిస్తోందని ఇదేవిధంగా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఓటర్లు, అధికారులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయి... ఆస్పత్రుల హబ్‌గా హైదరాబాద్

### వ్యాక్సిన్ క్యాపిటల్‌గా ఫార్మసీ రంగంలో అంతర్జాతీయ స్థాయి

### బయో ఏషియా సదస్సు ముగింపు కార్యక్రమంలో కిషన్ రెడ్డి

హైదరాబాద్ ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్) హైదరాబాద్ ముత్యాల నగరం గానే కాకుండా, ప్రపంచ ఫార్మసీగా, అంతర్జాతీయ స్థాయి ఆస్పత్రులు హబ్ గా ఖ్యాతికెక్కిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 22వ ఎడిషన్ బయో ఆసియా-2025 లాంటి గ్లోబల్ ఈవెంట్స్ నగర వేదికగా జరగడం, హెల్త్‌కేర్ రంగంలోని సాంకేతికత, సుస్థిరమైన పద్ధతుల గురించి చర్చించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బుధవారం బయో ఏషియా-2025 సదస్సు ముగింపు కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో వినూత్నమైన ఆవిష్కర్తలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో భారతదేశం విశేషమైన పురోగతి సాధిస్తోందని చెప్పారు. డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని గుర్తుచేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు మందులు అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో ప్రపంచ అవసరాల్లో 60 శాతానికి పైగా వ్యాక్సిన్లు, 20 శాతం జెనరిక్ మందులను భారత్ నుంచే సరఫరా చేస్తున్నామని చెప్పారు. పదేళ్లలో భారత ఫార్మా ఉత్పత్తుల ఎగుమతుల విలువ దాదాపు రెట్టింపు అయిందన్నారు. 2014లో 15 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి కాగా, 2024లో ఇది 27.85 బిలియన్ డాలర్లకు పెరిగిందని అన్నారు. భారత్‌లో ఫార్మా ఉత్పత్తులతో పాటు వివిధ రంగాల్లోనూ ఎగుమతులు పెరిగాయని చెప్పారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంపై కేంద్ర ప్రభుత్వం పెద్దమొత్తంలో పెట్టుబబడులు పెడుతున్న కారణంగానే ఈ మార్పులు సాధ్యమవుతున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలో వస్తున్న ఆర్థిక సంస్కరణల కారణంగా భారతదేశం ఇటీవలే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. సవిరీప భవిష్యత్తులోనే మూడో స్థానానికి ఎగబాకుతుందనే విశ్వాసం తమకుందని అన్నారు. ప్రధాన మంత్రి




నరేంద్రమోదీ దూరదృష్టి ఫలితంగా రక్షణ రంగంలో దిగుమతులు చేసుకునే పరిస్థితి నుంచి టాప్ -25 ఎగుమతుల దేశాల జాబితాలో చేరాం. 2014లో ఒక్క మొబైల్‌ఫోన్ కూడా ఎగుమతి చేయలేని పరిస్థితి నుంచి.. ఇప్పుడు రూ.1.28 లక్షల కోట్ల విలువైన మొబైల్‌ఫోన్లను ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం. రానున్న రెండేళ్లలో భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశిరచుకున్నాం. 2030 నాటికి ఏకంగా 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతాం. 2047కల్లా భారత్ 18 వేల డాలర్ల తలసరి ఆదాయంతో 30 ట్రిలియన్ ఎకానమీగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్, వేగంగా సమర్థవంతంగా పథకాల అమలు, యువశక్తి సామర్థ్యం, వివిధ రంగాల్లో నిపుణులు, పారిశ్రామికవేత్తలందరి కృషికారణంగానే ప్రగతి సాధిస్తున్నాం. 2014కు ముందు 'ఫియర్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 2014 తర్వాత 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దిశగా దేశం పరివర్తనం చెందింది. ఇదంతా కేంద్ర ప్రభుత్వం అనేక రంగాల్లో తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణల కారణంగానే సాధ్యమైంది. జీఎస్టీ అమల్లో అన్ని రంగాల పరిశ్రమలు లబ్ధి పొందాయి, ఫైనాన్షియల్ ఇంక్లూజన్ కారణంగా, మారుమూల ప్రాంతాల్లో ఉన్నవారికి కూడా నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా భారత్‌లో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని పలు అంతర్జాతీయ సంస్థలు తమ నివేదికల్లో పేర్కొన్నాయి. ఇటీవల కేంద్రం ప్రకటించిన బ్జడెట్‌లో వ్యక్తిగత ఆదాయపన్ను పరిమితిని రూ.12 లక్షల వరకు పెంచడం, భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలాన్నిస్తుంది. హైదరాబాద్ నగరం 'బల్క్ డ్రగ్ క్యాపిటల్', 'వ్యాక్సిన్ క్యాపిటల్'గా పురోగతి సాధించింది. అలాగే ఐటీ ఎగుమతుల్లో లీడర్‌గా నిలిచింది. 2024లో భాగ్యనగరంలోని సాఫ్ట్‌వేర్ కంపెనీల ద్వారా రూ.1.2 లక్షల కోట్ల ఐటీ సేవలు ఎగుమతులు జరిగాయి. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో అంతర్జాతీయంగా పరిశోధనలు, ఏఐ- హెల్త్ కేర్, తయారీ రంగంలో ఎంతో వృద్ధి చెందుతూ 'వసుధైవ కుటుంబకం' భావనకు ప్రతిబింబంగా భారత్ నిలుస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. భారత్ ఫార్మా రంగంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోంది. దేశంలోని ఫార్మా ఆదాయంలో 35 శాతం, బల్క్ డ్రగ్స్ లో 40 శాతం ఆదాయం భాగ్యనగరం నుంచే వస్తోంది. 800 ఫార్మా, బయోటెక్, మెడిటెక్ కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయి. హైదరాబాద్‌లో ఐఐటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్స్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ (నైపర్), సీసీఎంబీ, ఐఎస్‌బీ, నల్సార్, డీఆర్‌డీవో వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల నుంచి టాలెంటెడ్ యువకులు ఆయా రంగాల్లో సత్తా చాటేందుకు సిద్ధంగా ఉన్నారు. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, ఫార్మాసిటీ, మెడికల్ డివైజెస్ పార్కు వంటివి విదేశీ పెట్టుబడులను ఆకర్షించి, 2047 నాటికి 500 బిలియన్ డాలర్ల లైఫ్ సైన్సెస్ ఎకానమీ సృష్టి దిశగా అడుగులు వేసే అవకాశాలు హైదరాబాద్‌లో మెండుగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం లైఫ్ సైన్సెస్ రంగానికి ఊతమిచ్చేం దుకు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'మెడ్‌టెక్ మిత్ర'

## కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**సైనిక్‌పురి, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీ సాయి ఎంక్లివ్‌లో కాలనీ ప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. అక్కడ నెలకొన్న సమస్యల గురించి కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉప్పల్ నియోజకవర్గంలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు.శ్రీ సాయి ఎంక్లేవ్ కాలనీ ప్రతినిధులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, బద్రుద్దున్, మల్లారెడ్డి, గణేష్, కాశీ నాథ్, కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగరాజు కిరణ్, రమేశ్, సుధీర్ రవికాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి 50వేల విరాళం



**పెబ్బేరు, ఫిబ్రవరి26 (నిఘా న్యూస్):** పెబ్బేరు మున్సిపాలిటీలోని నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నిర్మాణానికి బుధవారం పెబ్బేరు పట్టణానికి చెందిన విశ్రాంత అధికారి సాయిబాబా 50వేల రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో శివ స్వాములు, గురు స్వాములు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శివారాధనలో పాల్గొన్న నగర మేయర్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** మహాశివరాత్రి పురస్కరించుకుని విశాఖ రైల్వే న్యూ కాలనీ ప్రాంతంలో త్రిమూర్తి శివజయంతి మహోత్సవాలు శ్రీ బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో నిర్వహించే శివారాధన కార్యక్రమంలో బుధవారం ముఖ్యఅతిథిగా మేయర్ వెంకట కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధర్మస్థాపనకై భగవంతుడు శివుడు రూపంలో ఈ భూమిపై అవతరించాడని సకల జీవులకు ఆధారం శివుడేనని శివరాత్రి పర్వదినాన శివయ్యకు దీపారాధన జాగారం చేస్తే సకల పాపాలు తొలగి పోతాయన్నారు.

## శివాలయాలలో కాంగ్రెస్ నేతల పూజలు



**ఉప్పల్, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతపూర్ లోని శివాలయం, ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లోని సహస్ర రామలింగేశ్వర స్వామి దేవాలయం, మీర్పేట్ హెచ్ బి కాలనీ లోని కైలాషగిరి మల్లికార్జున స్వామి దేవాలయం, నాచారం మహంకాళమ్మ దేవాలయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పలు శివాలయల్లో ప్రత్యేక పూజలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ ఈఓ.శ్రీనివాస్, అంజిరెడ్డి,సీతారాం రెడ్డి,విఠల్ నాయక్ ,పెద్ది నాగరాజ్ ,పాకాల రాజు అల్లురయ్య ,అనిల్ కుమార్ మల్లారెడ్డి. బాబురావు ప్రశాంత్, ఇమ్రాన్,ఆలయ ధర్మకర్తలు భూపాల్ రెడ్డి బి. నరసింహ శ్రీకాంత్ రెడ్డి ప్రవీణ్ కుమార్ లింగస్వామి భవాని వెంకట్రావు, ప్రకాష్, అరుణ్, కుమార్, విష్ణుకృష్ణ రెడ్డి, నాచారం డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ వసునూరి ప్రకాష్ రెడ్డి సంతోష్ రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు అంజయ్య, శ్రీనివాస్, మల్లికార్జున్, సురేశ్, మహేందర్, నరేందర్, కిషోర్, రాజేష్, మల్లేష్, శ్రావణ్ గౌడ్, సురేష్గౌడ్, ఆకాష్, అనిల్, సమ్మయ్య, లాజర్,ఉదయ్, జెమిని, వేణు, రమేష్,కాంతరావు, అంజయ్య, రాజయ్య, వేణు, సునీత, రాణి,దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



**మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గోల్నాక హనుమాన్ నగర్ లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలోని శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు.**

– అంబర్ పేట ఫిబ్రవరి 26(నిఘా న్యూస్)

# ఘనంగా ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### ప్రతిభావంతులైన విద్యార్థులకు చెక్కులు అందజేత

### మహేశ్వరం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు




**బాలాపూర్, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** విద్యార్థులు చిన్ననాటి నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించినందుకు కృషి చేయాలని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు అన్నారు. బుధవారం చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ సహకారంతో కార్పొరేషన్ లోని ప్రభుత్వ పాఠశాలలు సరస్వతి శిశు మందిర్ లలో గత సంవత్సరం పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు స్కాలర్షిప్ చెక్కులను అందజేశారు. బడంగ్పేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు క్లస్టర్ 1, 2ల అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అందెల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ద

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మున్ముందు ఉన్నత చదువులు చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడాలని, తాము చదువుకున్న పాఠశాలకు భవిష్యత్తులో ఏదో ఒక రకంగా సేవ చేయాలని కోరారు. జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ పేరుతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. నాదర్ గుల్ బీజేపీ కార్యాలయంలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, బడంగ్ పేట్ మాజీ సర్పంచ్ రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడికుడ యాదగిరి, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ పెత్తుల పుల్లారెడ్డి బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు రాంరెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, రేసు నరసింహారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, తోట అరేందర్ రెడ్డి, శశివర్ధన్ రెడ్డి, లక్ష్మీ నారాయణ యాదవ్ బీజేవైఎం నాయకులు ప్రవీణ్ గౌడ్, సతీష్ నంద, అడికే రవితేజ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసుల అత్యుత్సాహం





- **సర్వీస్ రోడ్ లేకపోవడంతో ఇబ్బంది పడుతున్న వాహనదారులు**
- **అష్టదిగ్బంధంలో గోల్నాక**
- **రాంగ్ సైడ్‌లో వచ్చే వాహనాల ఫోటోలు తీస్తున్న పోలీసులు**

**అంబర్‌పేట, ఫిబ్రవరి 26(నిఘాన్యూస్):** ఎట్టకేలకు బుధవారం అంబర్ పేట ఫ్లైఓవర్ పైనుండి వాహనాల రాకపోకలు ప్రారంభ మయ్యాయి. గత ఆరున్నర ఏళ్లుగా ఈ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు నత్త నడకగా సాగాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఫ్లైఓవర్ పై భాగంలో పనులు ప్రారంభమైన కింది భాగంలో చాలా వరకు పనులు పెండింగ్ లో ఉన్నాయి. ఫ్లవర్ పైభాగం నుంచి వాహనాల రాకపోకలను అనుమతించాలని ప్రజల నుంచి వత్తిడి పెరగడంతో మంగళవారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఈ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం నుంచి ఫ్లైఓవర్ పై నుండి వాహనాల రాకపోకలకు అనుమతి ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్ర మంత్రి ఆదేశాలతో పండుగ రోజు ఫ్లైఓవర్ పై నుండి వాహనాల రాకపోకలు ప్రారంభమయ్యాయి. అయితే సర్వీస్ రోడ్ లేకపోవడంతో గోల్నాక వైపుకువచ్చే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ప్రస్తుతం చే నంబర్ నుంచి గోల్నాక వైపుకు వచ్చే వాహనాలు చుట్టూ తిరిగి రావాల్సి వస్తోంది. ఈ క్రమంలో కొందరు వాహనదారులు రాంగ్ సైడ్ లో రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో రాంగ్ సైడ్ లో వచ్చే వాహనాల ఫోటోలను ట్రాఫిక్ పోలీసులు తీస్తున్నారు. ఈ సందర్భంగా వాహనదారులకు, ట్రాఫిక్ పోలీసులకు మధ్య వాగ్వివాదాలు చోటుచేసుకున్నాయి.

# లార్డ్స్ స్కూల్లో రిథమ్ - 25 వార్షికోత్సవం



**బాలాపూర్, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో మల్లాపూర్‌లో ఉన్న లార్డ్స్ హై స్కూల్‌లో రిథమ్2025 పేరిట పాఠశాల వార్షికోత్సవాన్ని లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్‌సిఐ, డీఆర్‌డిఓ ల ప్రముఖ శాస్త్రవేత్త బి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏకాగ్రత కోల్పోకుండా, తమ అపజయాలను మెట్లుగా మార్చుకుంటూ విజయ శిఖరాలకు చేరుకోవాలని, కొన్ని ఆలోచనాత్మక ఉదాహరణలతో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ దండు గణేష్, యూత్ నాయకులు బొర్రా మాధవ రెడ్డి, విధ్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ లార్డ్స్ విద్యాసంస్థ 20 ఏళ్లలో ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. అనంతరం చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ తల్లిదండ్రులకు లార్డ్స్ యాజమాన్యంపై ఉన్న అమితమైన నమ్మకం, వారి ప్రోత్సాహంతో అధ్యాపక బృందం అవిరళ కృషి, విద్యార్థుల పట్టుదల తమ విజయానికి కారణాలని అన్నారు. వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి, డైరక్టర్ శ్రీలత మాట్లాడుతూ లార్డ్ స్కూల్లో విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించే విషయాల్లో ముందు ఉంటామని తెలియజేశారు. తమ పాఠశాలల్లో సేవలందిస్తున్న ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థుల్లా కష్టపడుతూ విద్యార్థులతో మమేకమై విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడంలో సఫలీకృతులు అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డిన్ సతీష్ కుమార్, మల్లాపూర్ బ్రాంచ్ ప్రిన్సిపల్ కొండలరావు, లార్డ్స్ బ్రాంచెస్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కిరాణా షాపులో దొంగతనం

### నిందితుల నుండి ఐదు లక్షలు స్వాధీనం

### రిమాండ్ కు తరలించిన ఉప్పల్ పోలీసులు



**ఉప్పల్, ఫిబ్రవరి 26(నిఘా న్యూస్):** ఉప్పల్ గాంధీ నగర్ లోని నామన్ మార్కెటింగ్ హెూల్ సేల్ కిరాణా షాపు షటర్ తొలగించి నగదు దోచుకెళ్లిన ముగ్గురు పాత నేరస్తులను ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. సీఐ ఎన్.ఎలక్షన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నామన్ మార్కెటింగ్ హెూల్ సేల్ కిరాణా షాపును గ్యాన్ చంద్ శర్మ, రామ్ కిషోర్ అనే ఇద్దరు కజిన్ బ్రదర్స్. 8సంవత్సరాలనుండి గాంధీనగర్లో నడిపిస్తున్నారు. ఈ నెల శనివారం 22న రాత్రి 9 గంటలకు రామ్ కిషోర్ షాప్ క్లోజ్ చేసి వెళ్లారు.23 ఆదివారం తెల్లవారుజామున 5:30 హమాలి రాజు అనే వ్యక్తి నుండి షట్టర్ ఓపెన్ చేసి ఉందని ఫోన్ రావడం జరిగింది. షాప్‌కి వచ్చి చూసే వరకు షాపులోని ఉన్న ఏడు లక్షల రూపాయల నగదును దొంగలు ఎత్తుకెళ్లారు.22వ శనివారం తేది అర్ధరాత్రి తరువాత, ఆదివారం 23న తెల్లవారుజామున షట్టర్ తొలగించి గుర్తు తెలియని దుండగులు ఏడు లక్షలు చోరీ చేశారు.షాప్ లోకి వెళ్లే ముందు దొంగలు షాప్ ముందు ఉన్నటువంటి సీసీటీవీ ని ఉంది బెండ్ చేసి, ఒక వ్యక్తి లోపలికి ప్రవేశించాడు. దొంగ షాప్ లోనికి ప్రవేశించి, నగదు దొంగలిస్తున్నటువంటి దృశ్యాలు షాపులో ఉన్నట్టు సీసీ కెమెరాలు రికార్డు అయ్యాయి. గ్యాన్ చండ్ శర్మ ఉప్పల్ పోలీసులకు పిర్యాదు చేశారు. బుధవారం ఉదయం రాజ్యలక్ష్మి థియేటర్ ప్రాంతంలో పెట్రోల్ చేస్తున్న పోలీసులకు పెద్ద పసులూర్ వికారాబాద్ జిల్లా చెందిన మహమ్మద్ ఖదీర్(48), మోమిన్ పెట్ కు చెందిన అబ్దుల్ ఖలీద్ (48), రాజేంద్రనగర్ ఎంఎం పహాడ్ చెందిన షేక్ అబ్దుల్ మోయిన్ (42) లను అదుపులోకి తీసుకొని విచారించగా పొంతనల్లేని సమాధానం చెప్పారు. లేబర్ పని చేస్తూ ఉంటారు. గతంలో వీరు పలు నేరాలపై జైలుకు వెళ్లి వచ్చారు. నగరంలో ఫుట్పాతులపై పడుకుంటూ ముగ్గురు దొంగతనాలకు పాల్పడుతుంటారని పోలీసులు తెలిపారు . వారి వద్ద నుంచి ఐదు లక్షల ఇరవై వేల నగదును స్వాధీనం చేసుకొని బుధవారం రిమాండ్ తరలించారు. ఉప్పల్ సీఐ ఇన్ ఎలక్షన్ రెడ్డి ఆధ్వర్యంలో డిఐ. వై రామలింగారెడ్డి, సిసిఎస్ సీఐ జలంధర్ రెడ్డి, ఎస్సై కోటేశ్వరరావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



**మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కైలాసగిరి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో స్వామి వారికి అభిషేకం చేసి, దర్శనం చేసుకున్న కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్**

– మౌలాలి, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):

## ప్రొ.కుమార్‌కు సర్ సివి రామన్ ఎక్స్ లెన్స్ అవార్డు



**హైదరాబాద్ ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ అడ్మినిస్ట్రేటర్, సివిల్ ఇంజనీర్ నిపుణులు ఓయూ వైస్ చాన్సలర్ ప్రొ.కుమార్ మొలుగరం ఈ సం. సర్ సివి రామన్ ఎక్స్ లెన్సీ అవార్డు-25కు ఎంపిక చేసినట్టు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ్ ముదిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 28న ఈ అవార్డును ఓయూ క్యాంపస్ లో ప్రధానం చేస్తారని తెలిపారు. ఓయూ నుండి బ్యాచిలర్ డిగ్రీ, జె.ఎన్.టి.యూ నుండి మాస్టర్స్ డిగ్రీ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బొంబాయి నుండి డాక్టరేట్ పొందాడని పేర్కొన్నారు. 2018లో తెలంగాణ ప్రభుత్వం నుండి 'ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్ర అవార్డు', ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా, తెలంగాణ ప్రభుత్వం నుండి 'ఇయర్ 2018 ఇంజనీర్' అవార్డు, 2019లో స్మార్ట్ ఇన్‌ఫ్రా ట్రస్టీ ఆఫ్ ఇండియా ద్వారా విశ్వేశ్వరయ్య ఉత్తమ ఫ్యాకల్టీ అవార్డుతో సహా అనేక ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నట్లు తెలిపారు.

## వీరన్న గుట్టపై శివరాత్రి జాతర



**అంబర్‌పేట, ఫిబ్రవరి 26(నిఘా న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గోల్నాక వీరన్న గుట్ట మహాశివాలయానికి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా చారిత్రాత్మక శివాలయంలో ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు, రుద్ర హెూమాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ఉపవాస దీక్షలతో స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల శివనామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమొగాయి. తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి భీమనబోయిన నర్సింగ్ రావు యాదవ్ ముందుగా శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దేవాలయం చుట్టూ చలవ పందిర్లు వేశారు. భక్తులు క్యూలైన్ ద్వారా శివలింగాన్ని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి భీమనబోయిన నర్సింగ్ రావు యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు జట్టకృష్ణ, బొమ్మరాజు ఈశ్వర్ రావు, కాపరవేణి శ్రీనివాస్, ఎం.రాము లా ఆధ్వర్యంలో దేవాలయం వద్ద ఏర్పాట్లు చేశారు.

# సీమలో కరువు పేరుతో ఎదుగుతున్న నేతలు

- సీమలో 36 శాతం ఉన్న వ్యవసాయ భూమిలో ఏడు శాతానికే అందుతున్న నీరు
- గత 49 సంవత్సరాలుగా మోక్షం కలగని పెండింగ్ ప్రాజెక్టులు
- పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి పది శాతం నిధులు కేటాయించాలి
- రాష్ట్ర విభజన జరిగిందే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం
- కడప జిల్లాలో రాయలసీమ రౌండ్ టేబుల్ సమావేశం



**కడప, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** కడప సిపిఎం రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ డిమాండ్. గంటలకు కడప స్థానిక ప్రెస్ క్లబ్ నందు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాయలసీమలోని పెండింగ్ ప్రాజెక్టులు, పరిశ్రమ నిర్మాణానికి రాష్ట్ర బడ్జెట్లో పది శాతం నిధులు కేటాయించాలని రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. బుధవారం సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ అధ్యక్షతన వివిధ పక్షాన నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వి.రాంభూపాల్ మాట్లాడుతూ మద్రాస్ రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ భాషా ప్రయత్నం, తెలుగు ప్రాంత అభివృద్ధి నిర్లక్ష్యం కారణాలు అన్నారు. మరో మారు ప్రాంతాల వెనుకబాటు తనం కారణంగానే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ ఏర్పడడానికి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి విస్మరించడమే కారణమని చరిత్ర హెచ్చరిస్తున్నా పాలకులు ప్రభుత్వాలు పట్టించుకోకుండా, అభివృద్ధి వికేంద్రీకరణ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, మళ్లీ నేడు అనేక రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతీయ ఉద్యమాలు రావడానికి అవకాశం కల్పిస్తున్నారని వారు పాలక ప్రభుత్వాలను హెచ్చరించారు. గత 48సంవత్సరాలుగా రాయలసీమ లోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తికి రిజర్వాయర్ల పంట కాలవలు పిల్ల కాలువలు పూర్తికి శ్రద్ధ కనిపెట్టడం లేదని వారు గుర్తు చేశారు. రాయలసీమలో రాష్ట్ర జనాభాలో 30శాతం జనసాంద్రత కలిగి ఉందని, 36 శాతం వ్యవసాయానికి అనుకూలంగా భూమి ఉందని, కానీ ఏడు శాతం భూమికి మాత్రమే నీరు అందుతోందని ప్రభుత్వ లెక్కలు తెలుపుతున్నాయన్నారు. ఈ సమస్య పరిష్కారానికి పాలక ప్రభుత్వాలు రాష్ట్ర బడ్జెట్లో 10శాతం నిధులు కేటాయించి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని, బ్రిజేష్ కుమార్ వద్ద సీమ ప్రాజెక్టులకు నికర జలాలు కేటాయింపుకై పోరాడాలని పాలక ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. తుంగభద్ర డ్యామ్ 70 సంవత్సరాల కిందట నిర్మించారని మరమ్మత్తులు నోచుకోక 29వ గేటు కొట్టుకుపోయిందని కొత్త గేటు నిర్మాణం చేయమంటే వెల్డింగ్ చేసి తుప్పు పట్టిన గేట్ పెడతామంటున్నారని వారన్నారు. 86 వేల కోట్లతో గోదావరి నీరు రాయలసీమలోని "బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్" వద్దకు ఎత్తిపోతల ద్వారా తెస్తామని నమ్మ బలుకుతున్నారని, ఎన్ని దశాబ్దాలు పడుతుందో తెలియదని, రాష్ట్రంలోని టిడిపి, ఎన్.డి.ఏ. ప్రభుత్వం భవిష్యత్తు నాలుగున్నర సంవత్సరం, తమ కాల వ్యవధిలో ప్రజలను మభ్యపెట్టి జారుకోవడానికి పన్నిన కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. నీలం సంజీవరెడ్డి మొదలుకొని పీ.వీ.నరసింహారావు వరకు అనేకమంది రాష్ట్రపతులు, ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులుగా ఎన్నికైన "రాయలసీమ తీవ్ర క్షామ విముక్తికి" కృషి చేయలేదని, ఈ ప్రాంత ప్రజల కరువు సమస్యలను వారి రాజకీయ పదవుల అభివృద్ధికి ఉపయోగించుకున్న చరిత్ర ఉందన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీ ప్రజలను భ్రమలకుగురి చేస్తుంటే, మరోవైపు ప్రతిపక్ష పార్టీ అధికారం కోసం పాకులాడుతూ ఉందని, ప్రజల సమస్యలు అధికార, ప్రతిపక్ష పార్టీలు గాలికి వదిలేసాయని వారు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విజయ జ్యోతి మాట్లాడుతూ కడప జిల్లాలో 3 లక్షల 3 వేల ఎకరాలు సాగుకు అవకాశం ఉందని, కేవలం లక్ష ఎకరాలు మాత్రమే సాగవుతోందని, ఇది ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగానే జరిగిందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర మాట్లాడుతూ కాలేరు నగరి గ్రావిటీ ద్వారా నీరు సీమ పొలాలను తకుతూ ఉంటే , హంద్రీ నీవా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అందుతుందని, ఈ రెండు ప్రాజెక్టులు ప్రభుత్వాలు పూర్తి చేయటానికి, అటవీశాఖ క్లియరెన్సో గత 30 ఏళ్లుగా తీసుకొని రాకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. సిపిఐ (ఎం.ఎల్.లిబరేషన్) సమన్వయకర్త బి.ఓబయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లలో విదేశీ దిగుమతులకు రాయితీలుస్తూ స్వదేశీ దిగుమతులను నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. హేతువాద సంఘం జిల్లా నాయకులు సి.ఆర్.వి. ప్రసాద్, బి.ఎస్.పి.జిల్లా నాయకులు ఎస్.గుర్రప్ప, లోక్సత్తా నాయకులు కృష్ణ, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు డాక్టర్ శ్రీనివాసులు, ముస్లిం జేఏసీ నాయకులు బాబు భాయ్, విద్యావంతుల వేదిక ప్రసాదు, రాజ్యాంగ పరిరక్షణ వేదిక భాస్కర్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.రామ్మోహన్, బి.మనోహర్, వి.అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు కే.సత్యనారాయణ, గౌసియా బేగం, దస్తగిరి రెడ్డి, చాంద్ బాషా, జిల్లాలోని వివిధ మండాల సిపిఎం నేతలు పాల్గొన్నారు.



## బాల కోటేశ్వర స్వామిని దర్శించుకున్న కోదాడ ఎమ్మెల్యే


**అనంతగిరి, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం మేరకు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చన్నుపల్లి - వల్లపురం-జక్కేపల్లి లోని కొలువైన బాల కోటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించరు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకటరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు దేగ కొండయ్య త్రిపురారం మాజీ సర్పచ్ మందడి రంగారెడ్డి ప్రసాద్ శర్మ చన్నుపల్లి గ్రామ శాఖ ముస్కు మధుసూదన్ రెడ్డి చన్నుపల్లి మాజీ సర్పంచ్ కుమ్మరి గురవయ్య మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ దస్తగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ్ నగర్‌లో శివ భక్తుల పూజలు




**అంబర్ పేట ఫిబ్రవరి 26(నిఘా న్యూస్)** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అంబర్ పేట ప్రేమ్ నగర్ లోని ముత్యాలమ్మ నల్ల పోచమ్మ దేవాలయంలో రాష్ట్ర బీసీ విద్యార్థి విభాగం నాయకుడు రాజశేఖర్ గంగాపుత్ర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివలింగానికి ఆయన అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తులందరిపై పరమేశ్వరుని కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు చెప్పారు. మహాశివుని ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ప్రతినిధులు యాదగిరి, బాలయ్య, శంకర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ శిల్పారామంలో నాట్య ప్రదర్శనలు



**ఉప్పల్, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో శివరాత్రి పండుగ సందర్భంగా బుధవారం పార్కి స్కూల్ అఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ డాక్టర్ సాయి జీవన బృందం చే కథక్, భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. గణేష్ వందన, కాళీ కౌతం, అభినయ్ గీత్, కీర్తనై, తులసి దాస్ భజన, వర్ణం, సరస్వతి, శివ కైలాశోన్కి వాసి మొదలైన అంశాలను కళాకారులూ కిషన్, మనస్వి, తేజేశ్వర్, సర్గ, జీవనలు ప్రదర్శించి మెప్పించారు.

## తూప్రాన్‌లో శివ భక్తుల సందడి



**తూప్రాన్, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ ప్రధాన రహదారి పండ్ల దుకాణాలతో వెల్లివిరిసింది. ఇట్టి పర్వదినాన శివుని భక్తులు ఉపవాసాలు ఉండడం ఆనవాయితి. ఇందులో భాగంగా గత 40 సంవత్సరాల నుండి తూప్రాన్ ప్రధాన రహదారి శివ భక్తజన సందోహంతో పండ్లను సేకరించే పనిలో పూర్తిగా నిమగ్నమై ఉంటారు. ఇదే రోజున మున్సిపల్‌లోని శివాలయం భక్తుల పూజలతో శివుడు పరవశించిపోతూ ఉంటాడు. తూప్రాన్ మండల పరిధియే కాక మనోహరాబాద్, మసాయిపేట్, వెల్దుర్తి, వివిధ మండలాలలోని ప్రజలు తూప్రాన్ కు చేరుకుని ఉపవాస దీక్షకు కావలసిన పండ్లను పూజా సమాగ్రిని సేకరిస్తూ వెళుతూ ఉంటారు. ప్రధాన రహదారి జన సందోహంతో కిటకిట లాడుతుంది, ఉపవాస దీక్ష విరమించిన అనంతరం రాత్రుల్లో శివాలయాల్లో వివిధ దేవాలయాలలో జాగారాలు పూజలు చేస్తూ శివనామ స్మరణతో మమేకమై పోతుంటారు.

## వెలుగు గుట్టలో భక్తులకు పండ్ల పంపిణీ




**హబ్సిగూడ, ఫిబ్రవరి 26(నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ లో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా వెలుగు గుట్ట శ్రీ మల్లికార్జున స్వామి వారి టెంపుల్ లో యువజన కాంగ్రెస్ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు పండ్లలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, టెంపుల్ ఈఓ, కమిటీ చెర్మెన్ జన్ని రఘు, సభ్యులు జి.విజయ్ కుమార్, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ పటేల్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర నాయక్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్, ప్రభాకర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, షేక్ షబ్బీర్, సుమన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఉప్పల్‌లో పలు శివాలయాలలో పూజలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి పాల్గొన్నారు. ఉప్పల్ డివిజన్‌లోని ఓల్డ్ భారత్ నగర్ లోని దేవాలయాలలో కాంగ్రెస్ నాయకులతో కలిసి పలు శివాలయాల్లో రజిత రెడ్డి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

– ఉప్పల్, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):



కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఆలయ ఈవో ఎన్ లావణ్య పరమశివునికి పంచామృత అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లను చేసినట్లుగా తెలిపారు.

– బాలాపూర్, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):





నారాయణపేట మరికల్ ధన్వాడ ఊట్కూర్ మండల పరిధిలోని మండలాలు గ్రామాలలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా సందర్భంగా ప్రజలు సమీప ఆలయాలలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఉపవాస దీక్షలతో పెద్ద ఎత్తున జాగరణ చేశారు.

– నారాయణపేట, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):

# శివ నామస్మరణతో మారు మోగిన ఆలయాలు



### హాజరైన పటాన్ చెరు ఎమ్మెల్యే జిఎంఆర్ నీలం మధు ముదిరాజ్ ప్రత్యేక పూజలు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 26(నిఘా న్యూస్):** మహా శివరాత్రి సందర్భంగా సంగారెడ్డి జిల్లాలోని ఆలయాలు భక్తులతో మారుమోగుతున్నాయి. శివనామ స్మరణతో ఆలయ పరిసరాలు భక్తిభావంతో నిండిపోయాయి. వివిధ దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హెూమాలు నిర్వహించబడుతున్నాయి. శివరాత్రి పవిత్ర రాత్రి, ఇది పరమశివుని ఆరాధనకు ఎంతో ప్రాముఖ్యం కలిగిన రోజు. బుధవారం శివుని భక్తులు ఉపవాస దీక్షను పాటిస్తూ, రాత్రివేళ భజనలు, జాగరణ చేయడం ఆనవాయితీ. శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహిస్తారు.సంగారెడ్డిజిల్లా లో ఆలయాల్లో భక్తుల సందడి పెరిగి పోయి%శీ%ది.ప్రముఖ ఆధాత్మిక కేంద్రం జ్యోతిర్ వస్తు విద్యాపీఠంలో నీలం మధు ముదిరాజ్ 18 అడుగుల రుద్రాక్ష శివ లింగం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచే దేవాలయలకు భక్తులు పోటెత్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కల్పగూర్ శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు, రుద్ర హెూమాలు, మహానైవేద్యాలు సమర్పించారు. రాత్రి గం.12కు శివలింగంపై పాలు, తేనె, పంచామృతాలతో మహా అభిషేకం నిర్వహించనున్నారు. ప్రతి శివాలయాల్లో శివ భజనలు, పారాయణాలు, జాగరణ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఓం నమః శివాయ మంత్రాన్ని జపిస్తూ, శివుని అనుగ్రహాన్ని పొందేందుకు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలి వస్తున్నారు. ఈ పవిత్ర శివరాత్రి రోజు శివుని కృప అందరిపై ఉంటుందని భక్తులు విశ్వసిస్తున్నారు.శివుని ఆశీస్సులతో అందరికీ మంగళం కలగాలని వేడుకున్నారు. పఠాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విద్యా పీఠంను సందర్శించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీరన్న గుట్టపై మహాశివరాత్రి వేడుకలు

### హాజరైన డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల లతా రెడ్డి



**హయత్‌నగర్, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** మహాశివరాత్రి పండుగ పర్వదినం సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం లోని వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మన్సురాబాద్ డివిజన్ కార్పొరేటర్ ఎల్బీనగర్ జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి. మన్సురాబాద్ డివిజన్ వీరన్న గుట్ట దేవదేవుడు మహా శివుడి ఆశీస్సులు కోరుతూ భక్త జనంతో పాటు సతీ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ లత రెడ్డి మాట్లాడుతూ సద్బుద్ధి మేధస్సు ఇంద్రియ నిగ్రహాన్ని తేజస్సును ప్రసాదించి కోరిన వరాలను ప్రసాదించే లోకనాథుడు అర్ధనారీశ్వరుడు పార్వతీ సమేత మహాశివుడని భక్తి ప్రవర్తులతో పూజలు నిర్వహించారు.

సహారా ఎస్టేట్స్ లో ఉన్న శివాలయంను చిన్ననాటి నుండి నుండి పూజిస్తున్న, ఎంతో పవిత్రమైన దేవాలయం అని అన్నారు. డివిజన్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ పరమేశ్వరునికి పాలాభిషేకం చేసి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

హయత్ నగర్ డివిజన్లోని వీరన్న గుట్టపై స్వయంభుగా వెలసిన శివ శివాలయం ఐదువందల ఏళ్ల నాటి దేవాలయం అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజల సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నామని వీరన్న గుట్ట శివాలయాన్ని ఒక ఆరాధ్య నిలయంగా మార్చే దిశగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా భక్తజనం గుట్టపై దాకా వాహనాలు వెళ్లేందుకు దారి చేస్తున్నామన్నారు. జాతీయ రహదారి పై నుండి గుట్టపై వరకు కాషాయ తోరణాలతో రాత్రి సమయంలో విద్యుత్ దీపాలతో అద్భుతమైన అన్ని ఏర్పాట్లను వారం రోజుల నుండి కొనసాగిస్తున్నామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహాయక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా బుధవారం రాత్రి ఎనిమిది గంటల నుండి అంగరంగ వైభవంగా భక్తి పారాయణ భజన కార్యక్రమంతో శివరాత్రి ఉపవాస దీక్షను భక్త భక్తజనం గుట్టపైనే నిర్వహించుకునేందుకు అన్ని ఏర్పాట్లను చేసామన్నారు. స్వయంగా నేను కూడా గత రెండు సంవత్సరాలుగా వీరన్న గుట్ట పైన శివనామస్మరణతో జాగరణ చేయడం జరుగుతుందని యధావిధిగా ఈ సంవత్సరం కూడా వైభవంగా ఏర్పాట్లన్నీ చేసి రాత్రి జాగరణ ఇక్కడే చేస్తున్నానని తెలియజేశారు. వీరన్న గుట్ట పైన అన్ని ఏర్పాట్లు చేసి పరిసర కాలనీలా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహకరించిన వివిధ కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు వీరన్న గుట్ట శివాలయం సేవాసమితి డివిజన్ భాజపా నాయకులు కార్యకర్తలందరికీ మహాదేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని గురువారం భక్తిశ్రద్ధలతో జరగబోయే శివపార్వతుల కళ్యాణ మహెూత్సవ పూజా కార్యక్రమంలో డివిజన్ ప్రజలందరూ పాల్గొనాలని భాజపా కార్పొరేటర్ కొప్పుల కోరారు.



## వైభవంగా శ్రీ సిద్దేశ్వర స్వామి జాతర మహోత్సవం

- రెండు రోజులపాటు జరగనున్న జాతర ఉత్సవాలు
- మొదటి రోజు స్వామివారిని పల్లకి సేవలో ఊరేగింపు
- పల్లకి సేవలో పాల్గొన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**మద్దూర్, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** మహాశివరాత్రి సందర్భంగా శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు రెండు రోజులపాటు ఘనంగా జరగనున్నాయి. నారాయణపేట జిల్లా మద్దూర్ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ సిద్దేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మొదటి రోజు స్వామివారికి, గణపతి హోమం, రుద్ర హోమం, గాయత్రి హోమం, 108 కలశ పూజ, అన్నాభిషేకం, గ్రామంలో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయం నుండి స్వామివారిని పల్లకి సేవలో గ్రామంలో ఊరేగిస్తూ, శివ స్వాములు,భక్తులు భజనలు చేస్తూ ఆలయానికి చేరుకున్నారు. స్వామివారి పల్లకి సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. మొదటిరోజు మహాశివరాత్రి కావడంతో స్వామివారి దర్శనం కోసం ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. రెండవ రోజు శ్రీ సత్యనారాయణ వ్రతం, అన్నదాన కార్యక్రమం, జాతర మహోత్సవం,సాయంత్రం ఆలయంలో భజనలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంచర్ల గోపాల్, గ్రామ పెద్దలు, శివ స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకునికి నేతల నివాళులు



**వలిగొండ, ఫిబ్రవరి 26(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామంలో కీర్తిశేషులు కోమటిరెడ్డి యాదిరెడ్డి అకాల మరణంతో గోపరాజుపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్థివ దేహం పై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు. అలాగే కీ.శే. కోమటిరెడ్డి యాదిరెడ్డి పోస్టల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తూ ఉత్తమ సేవలు అందించి మంచి పేరు తెచ్చుకునే వ్యక్తి అని సిపిఎం గ్రామ శాఖ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గాజులు ఆంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు చిల్లర స్వామి మాజీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పులగూర్ల లింగారెడ్డి యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సంగిశెట్టి రమేష్ జనసేన మండల నాయకులు మేడి కుమార్ కాంగ్రెస్ నాయకులు వల్లమల్ల బిక్షపతి పాలకూర్ల మల్లేశం పాలకూర్ల అంజయ్య ఎర్ర భూపాల్ ఎనుగుల సత్తయ్య కేతం సుదర్శన్ కట్ట మల్లేశం అలాగే సిపిఎం గ్రామ కార్యదర్శి ఏనుగుల నరసింహ సిపిఎం నాయకులు సంగపాక బిక్షపతి రుద్రపెల్లి లింగయ్య సలిగంజి నరసయ్య సలిగంజి రాజయ్య సలగంజి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో బెల్ట్ షాపుల జోరు

**ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో**
**బార్ షాపులు బందు తో బెల్ట్ జోరు**
**బెల్ట్ షాపులపై దృష్టి పెట్టని ఎక్సైజ్ శాఖ**



**కారేపల్లి, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** కారేపల్లి (సింగరేణి) మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బార్ షాపులు సీజ్ కావడంతో బెల్ట్ షాపుల జోరు అధికమైంది. యదేచ్చగా పట్టపగలే కాకుండా అర్ధరాత్రి వరకు బెల్ట్ షాపులో మద్యం సరఫరా జరుగుతుంది. అధిక రేట్లకు మద్యం కొనుగోలు చేసే మద్యం బాబులకు ఒక్కొక్క కోటర్ బాటిల్ పై 30 నుంచి 40, ఒక్కొక్క బీర్ బాటిల్ పై 40 రూపాయలు అధికంగా విక్రయిస్తున్నట్లు మందుబాబులు వాపోతున్నారు. బెల్ట్ షాపులపై 'ఎక్సైజ్ శాఖ దృష్టి పెట్టకపోవడంతో పుట్టగొడుగుల పుట్టకొస్తూ మద్యం విగ్రహిస్తున్నారు. బెల్ట్ షాపులను నియంత్రణ చేయాలని మండల ప్రజలు సంబంధిత శాఖను కోరారు.

## పెట్టికోటలో పార్వతీ పరమేశ్వరుల ఊరేగింపు



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని పెట్టికోట గ్రామంలో మహాశివరాత్రి పండగ సందర్భంగా పార్వతీ పరమేశ్వరులు విగ్రహాలను ఊరేగింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు అడుగడుగున స్వామివారికి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొంగటి హుస్సేన్ రెడ్డి, నారాయణరెడ్డి, పూజారి గిరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.





# వైభవోపేతంగా చక్రధారుడి చక్రస్నానం

**ధ్వజావరోహణంతో ముగిసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామిలి బ్రహ్మోత్సవాలు**

**చంద్రగిరి, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** శ్రీనివాస మంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజున చక్రస్నానం శాస్త్రోక్తంగా జరిగింది. అర్చకులు, అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున స్నానాలు ఆచరించారు. ఉదయం 6 నుండి 7 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు పుష్కరిణి ఎదురుగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. అనంతరం చక్రస్నానం కార్యక్రమాన్ని గోవింద నామస్మరణలు, భక్త భజనలు, వేద మంత్రోచ్ఛరణలు నడుమ శాస్త్ర యుక్తంగా నిర్వహించారు. కంకణ బట్టార్ నారాయణాచార్యులు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వ స్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. అనంతరం చక్రస్నానం జరిగింది. ఇందులో విష్వక్సేనారాధన, పుణ్యాహవచనంముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించి,

ఈ వేడుకలో ఒక్కో క్రతువులో బాదం, ఎండు ద్రాక్ష, నెమలి ఈకలు, పవిత్రాలు, తులసి,ఉత్తమ జాతి పుష్ప మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. వీటిని శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమోక్తంగా స్నపనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపనిషత్తు మంత్రాలు, దశశాంతి మంత్రాలు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం వంటి పంచసూక్త మంత్రాలు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే వేదాలను టిటిడి వేదపారాయణదారులు పారాయణం చేశారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమ జాతి పుష్ప మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. సాయంత్రం 6 నుండి 7 గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) పులివర్తి సుధా రెడ్డి, ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, మోహన రంగాచార్యులు సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధన శేఖర్, చంద్రగిరి సీఐ సుబ్బరామిరెడ్డి, తహసిల్దార్ శివరాం సుబ్బయ్య, ఎంపీడీవో శేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు సాధారణ ప్రసవానికే సిద్ధం కావాలి

**ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ స్నేహ**



**తాండూరు, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** మహిళలు గర్భం దాల్చిన వెంటనే గ్రామీణ ప్రాంతాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పర్యటించి, డాక్టర్లను సంప్రదించి మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కార్డులో పేరు నమోదు చేసుకుని, డాక్టర్ల సూచనల ప్రకారం ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ స్నేహ వెల్లడించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దరిమీది రవిశంకర్ ఆధ్వర్యంలో తనతో పాటు తదితర ప్రసూతి వైద్య నిపుణులైన డాక్టర్లు. ప్రసవం నిమిత్తం ఆసుపత్రికి సందర్శించిన గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు చేయడానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడించారు. గర్భిణీ స్త్రీలు సాధారణ ప్రసవాలు చేసుకోవడానికి వారి కుటుంబ సభ్యులు ప్రోత్సహించాలని కోరారు. ప్రసవ సమయంలో గర్భిణీ స్త్రీలకు నొప్పులు ప్రారంభమైతే ఓపిక పట్టాలని కోరారు. ప్రసవ సమయంలో గర్భిణీ స్త్రీలు డాక్టర్ల పర్యవేక్షణలో ఉంటారు. కావున భయం వీడాలని సూచించారు. డాక్టర్లు సూచించిన ప్రకారం ఆరోగ్య పరీక్షలతో పాటు, ఆరోగ్య నియమావళి పాటించడం శ్రేయస్కరమని హితవు పలికారు. గర్భిణీ స్త్రీకి మొదటి కాన్పు సాధారణ ప్రసవం అయితే, రెండవ కాన్పు సైతం సాధారణ ప్రసవం అవుతుందని గర్భిణీ స్త్రీలకు భరోసా కల్పించారు. సాధారణ ప్రసవం తర్వాత త్వరితగతిన తల్లి ఆరోగ్యం మెరుగుపడుతుందని గుర్తు చేశారు. తల్లి పాలు నవజాత శిశువుకు తొందరగా పట్టిస్తుందని పేర్కొన్నారు. ఇన్ఫెక్షన్ల ప్రభావం తక్కువ ఉంటుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే శస్త్ర చికిత్సతో ప్రసవాలు చేసుకోవాలని వెల్లడించారు. శస్త్ర చికిత్సతో ప్రసవం అయితే రెండవసారి సైతం శస్త్ర చికిత్సతో ప్రసవం కావడానికే అవకాశాలు అధికమని గుర్తు చేశారు. కావున గర్భిణీ స్త్రీలు సాధారణ ప్రసవానికే ప్రాధాన్యత ఇచ్చి, సాధారణ ప్రసవం చేసుకుని తల్లి నవజాత శిశువు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# కార్మికుల హక్కుల కోసం పోరాడిన నేత వెంకటేశం

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ తదితరుల నివాళి**



**వలిగొండం, ఫిబ్రవరి 26(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ సిపిఎం పార్టీ వేములకొండ గ్రామ శాఖ కార్యదర్శి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కోలగాని వెంకటేశం మృతి సిపిఎం పార్టీకి వారి కుటుంబానికి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. వేములకొండ లక్ష్మాపురం గ్రామాల మధ్యన బ్రిడ్జిపై ప్రయాణం చేస్తూ ప్రమాదవశాత్తుతో బ్రిడ్జి క్రింద పడి మృతి చెందిన వెంకటేశం అంత్యక్రియల్లో ఆయన పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశం మృతి వారి కుటుంబంతోపాటు సిపిఎం పార్టీకి తీరని లోటని వారి ఆశయ సాధన కోసం వారి స్ఫూర్తితో సిపిఎం కార్యకర్తలు పని చేయాలని కోరారు. చిన్ననాటి నుండి సిపిఎం పార్టీ జెండా కింద కార్మికుల హక్కుల కోసం వెంకటేశం పోరాడాడని గుర్తు చేశారు. వారి కుటుంబానికి సిపిఎం పార్టీ ఎల్లవేళలా ఉండగా ఉంటుందని కుటుంబ సభ్యులు ధైర్యంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు కర్ణకంటి యాదయ్య,సిఐటియు జిల్లా నాయకులు రాధారపు మల్లేశం,చేగురి నగేష్, సిపిఎం వేములకొండ నాయకులు పులిపల్పుల మల్లేశం, అడిసెర్లపల్లి ధర్మచారి, కాడిగళ్ల రాకేష్, ఒలికి బిక్షపతి, ఏనుగుల నరసింహ, సంఘపాక బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నైలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు

**ఇండియన్ ఫైన్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో సామూహిక పంచరత్న కృతుల ఆలాపన**





**తిరుపతి, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** సంప్రదాయ లలిత కళల వారసత్వానికి ప్రతీకగా నిలుస్తున్న ఇండియన్ ఫైన్ ఆర్ట్స్ సొసైటీ (ఐఎఫ్ఎఎస్) చెన్నైలో అతి పురాతన సభగా గుర్తింపు పొంది, లలిత కళలను ప్రజల్లోనూ, యువకుల్లోనూ ప్రత్యేకంగా సంప్రదాయ సంగీతాన్ని ప్రోత్సహిస్తూ శనివారం వార్షిక త్యాగరాజ ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా పలువురు సంగీత విద్వాంసులు పాల్గొని త్యాగరాజ స్వామి విరచిత పంచరత్న కృతులను ఆలపించారు. కర్నాటక సంగీత త్రిమూర్తులలో త్యాగరాజ స్వామితో పాటు ముత్తుస్వామి దీక్షితార్, శ్యామ శాస్త్రిలు ఉన్నారు. తమిళనాడు తంజావూరు జిల్లాలోని తిరువయ్యారులో ప్రతి సంవత్సరం ఆయనను సంస్మరిస్తూ పంచరత్న కృతులను ఆలపించడం పరిపాటి అదే సమయంలో దేశంతో పాటు, ప్రపంచంలోని అన్ని నగరాల్లో పంచరత్న కృతులను ఆలపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పేరుపొందిన కర్నాటక సంగీత విద్వాంసులు పలువురు ఏకమై పంచరత్న కృతులను ఆలపించారు. గాత్ర విద్వాంసులతో పాటు వయోలిన్, మృదంగం, ఘటం, మోర్సింగ్, కంజీర విద్వాంసులు 70 మందికి పైగా పాల్గొని పంచరత్న కృతులను ఆలపించారు. వారిలో ప్రఖ్యాత విద్వాంసులైన శ్రీముష్ణం వీ రాజారావు, నర్మద, భూషణి కల్యాణ రామన్, అయ్యర్ సిస్టర్స్, మధువంతి భద్రి, స్వాతిశ్రీ, గీతారాజా, కలకత్తా శంకర్, శ్రీరంజనీ కౌశిక్, పీఎస్ అముదు, తిరుచ్చి కే.మురళి, తిరువిడైమరుదూర్ ఎస్.రాధాకృష్ణన్, కరూర్ కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు ఇంకా ఇండియన్ ఫైన్ ఆర్ట్స్ సొసైటీ అధ్యక్షులు కేవీ. రామచంద్రన్, గౌరవ కార్యదర్శి డాక్టర్ ఆర్. రాధాకృష్ణన్ తదితరులు ఉన్నారు.



## బెల్లంకొండలో మహాశివరాత్రి వేడుకలు

**భక్తులతో కిక్కిరిసిన శివాలయం**



**బెల్లంకొండ, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** మహాశివరాత్రి వేడుకలు మండల కేంద్రంలోని బెల్లంకొండ కొండ సమీపంలో ఉన్న శివాలయం వద్ద బుధవారం ఘనంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో శివాలయానికి వచ్చి మహా శివుడు దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయంలో స్వామివారికి భక్తులు అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివనామస్మరణలతో శివాలయం మారుమోగింది. ఆలయం వద్ద ఎలాంటి ఇబ్బందులు భక్తులు ఎదుర్కోకుండా పెద్ద ఎత్తున గ్రామ పెద్దలు పిఎస్కే మస్తాన్ షరీఫ్ సర్పంచ్ సముద్రం మిత్ర మండలి ఏర్పాట్లు చేశారు.ఆలయ అర్చకులు కనగాల రామారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**భక్తులకు మహా అన్నదానం..**

దక్షిణామూర్తి ఫౌండేషన్ నాగిరెడ్డిపాలెం వారి సౌజన్యంతో బెల్లంకొండ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా శివాలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర తెదేపా మైనారిటీ ప్రధాన కార్యదర్శి పిఎస్కే మస్తాన్ షరీఫ్ సర్పంచ్ గడిపర్తి జ్యోతి సముద్రం మాజీ సర్పంచ్ సయ్యద్ జానీ ఎన్. పిచ్చయ్య షేక్ సలాం కొండవీటి షేక్ అహ్మద్ గుంటూరు సాయి జవ్వాజీ పాపయ్య భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

**నేటి ఎన్నికలకు సర్వం సిద్ధం**




**మోత్కూరు, ఫిబ్రవరి 26(నిఘా న్యూస్):** ఉమ్మడి వరంగల్,ఖమ్మం, నల్గొండ జిల్లాలోని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27 గురువారం జరుగుతుండగా, బుధవారం ఎన్నికల సామాగ్రితో సిబ్బంది పాల్గొన్నారు.మోత్కూరు లో పోలింగ్ కేంద్రం 132 నెం.లో ఉపాధ్యాయ ఓటర్లు 70 సంఖ్య ఉన్నారు. నిర్వహణ సిబ్బంది 5 గురు తో పాటు తహసిల్దార్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వీరభద్ర స్వామిని దర్శించిన ఎమ్మెల్యే బత్తుల

**కోరుకొండ, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ భక్తులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆలయ ఈవో కి తెలియజేసారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్న వితరణ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కి స్వామి వారి దివ్య ప్రసాదాన్ని అందజేసిన ఆలయ ఈవో. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా మల్లేశ్వరస్వామి 70వ వార్షికోత్సవం

### ఆలయంలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండలం మామిళ్ళవారిగూడెం మల్లేశ్వరస్వామి 70వ వార్షికోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పాటు క్యూలైన్‌లు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేశారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అయన వెంట జూపల్లి రమేష్, ప్రమోద్ ఉన్నారు.

## శివరాత్రి జాగరణకు వీఐపీ పాస్‌తో ఇక్కట్లు

### వివిఐపీ పాస్ ఉన్నా బయటికి గెంటేయిస్తున్న లీడర్‌లు




**ఇల్లందు, ఫిబ్రవరి 26(నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ జై కె డైమండ్ స్టేడియంలోదమహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుల్లితెర నటీనటులతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించటంలో భాగంగా స్థానికులకు వివిఐపి పాస్ ఇచ్చినట్లే ఇచ్చి, అందుకు తగ్గ ఏర్పాట్లు లేకపోవడంతో అట్టి కార్యక్రమంలో హల్చల్ చేస్తున్న లీడర్లు ఇచ్చిన పాసులను చూసి తిరస్కరింప చేస్తూ వెళ్ళగొట్టడంపై పలువురు ఆగ్రహించారు. అలాంటప్పుడు పాస్‌లు ఇవ్వడం ఎందుకు రానివ్వకుండా అడ్డుకోవడం ఎందుకు అంటూ పలువురు ప్రశ్నించారు.

## డైరీ ఫాంను సందర్శించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**కారేపల్లి, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కారేపల్లి లోని బెల్ రవి డైరీ ఫాంను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిని అభినందించి. ఇంత పెద్ద మొత్తంలో డైరీ ఫామ్ ఏర్పాటు చేసి. సుమారు వేయి లీటర్ల పాల ఉత్పత్తి చేయడం అభినందించదగ్గ విషయం అని అన్నారు. నాణ్యమైన పాలు అందిస్తున్న రవిని గౌరవ ఎమ్మెల్యే అభినందించారు. యువత పరిశ్రమ స్థాపనలో రవిని ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో పాడి పరిశ్రమలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల తోడ్పాటులను అందిస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే డైరీ ఫార్మ్‌ను సందర్శించినందుకు బెల్ రవి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పోలింగ్ విధులను పకడ్బందీగా చేపట్టాలి

### అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం, ఫిబ్రవరి 26(నిఘా న్యూస్):** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ.పద్మశ్రీతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ,డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని,పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన సామాగ్రిని పోలింగ్ సిబ్బందికి అప్పజెప్పాలని సూచించారు.పోలింగ్ సిబ్బందితో మాట్లాడుతూ,ఒకటికి రెండు సార్లు పోలింగ్ సామగ్రి సరిచూసుకొని తీసుకొని వెళ్ళాలని, ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం ఖమ్మం జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, మొత్తం 4089 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని తెలిపారు.ఎన్నికలు సజావుగా జరిగేందుకు 9 సెక్టార్ అధికారులు, 28 ప్రిసైడింగ్ అధికారులు, 27 అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులు, 58 ఇతర పోలింగ్ సిబ్బంది , 28 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు,8 రూట్లలో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది,సామాగ్రిని తరలిస్తున్నామని,వీటి కోసం 8 ఆర్టీసీ బస్సులను సన్నద్ధం చేశామని అన్నారు.ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన చల్లని నీరు, క్యూలైన్ల వద్ద టెంట్, ఇతర సౌకర్యాలు కల్పించామని, జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠ భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. ఉపాధ్యాయ ఓటర్లందరూ తప్పనిసరిగా ఫిబ్రవరి 27న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని అదనపు కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించు కోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.పోలింగ్ సామాగ్రితో ఎన్నికల విధుల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి తరలివెళ్లి, పోలింగ్ కేంద్రంలో గురువారం నాటి పోలింగ్ కు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.సహాయ రిటర్నింగ్ అధికారిణి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షణ చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కనుపూరు శ్రీ మల్లికార్జున స్వామికి నేతల పూజలు



### అన్న సమారాధన కార్యక్రమానికి లక్ష రూపాయలు విరాళం

**గోకవరం, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** మహా శివరాత్రి ఉత్సవాలు సందర్భంగా కోరుకొండ మండలం కనుపూరు గ్రామంలోని భ్రమరాంబిక సమేత స్వయంభు పంచముఖ జ్యోతిస్వరూప మల్లికార్జున స్వామి వారిని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు బుధవారం దర్శించుకున్నారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పూలమాలతో స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు. ఆలయం వద్ద జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు కంబాల శ్రీనివాసరావు అందజేశారు. అలాగే అన్న సమారాధన వద్ద పలు పాటలతో భక్తులను రంజింపచేస్తున్న ఏడుగురు కళాకారులకు ఒక్కొక్కరికి 2 వేల చొప్పున 14 వేలు రూపాయలు అందజేశారు. గతంలో కనుపూరు శివాలయం వద్ద వాటర్ ట్యాంక్ నిర్మాణానికి 50 వేలు రూపాయల విరాళాన్ని కంబాల శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైందవ ధర్మాన్ని కాపాడటం కోసం దాదాపుగా వంద గ్రామాలలోని 150 దేవాలయాల అభివృద్ధికి కోట్ల రూపాయల విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆడపడుచుల కోసం బంగారం వరలక్ష్మి కానుక, చీరలు పంపిణీ వంటి పలు విశిష్ట కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆలయాల్లో నిత్యం ధూప, నైవేద్యాలు జరగాలనే సంకల్పంతో పలు ఆలయాలకు ఉచితంగా పూజ సామాగ్రిని అందజేస్తున్నామని అన్నారు. వృద్ధులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు, ఏఆధారం లేని పేదలకు ప్రతి నెల ఉచితంగా బియ్యం పంపిణీ, అలాగే ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ వంటి 14 ఉచిత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. హిందూధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మన ధర్మాన్ని రక్షించుకోవడం కోసం అందరూ కలిసి కట్టుగా నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, బీజేపీ గోకవరం మండలం అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, దళిత నాయకుడు వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథ రావు శర్మ, కట్టా కళ్యాణ్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పాశల గణేష్, ప్రగడ ప్రభ, కడప సతీష్, కేబుల్ రాజు, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


## గాలి వారి పల్లెలో వాటర్ ప్లాంట్ ప్రారంభం





**తిరుపతి, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** అన్నమయ్య జిల్లా కెవి పల్లి మండలం గాలి వారి పల్లి గ్రామంలో ముప్పవరపు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను బుధవారం ప్రారంభించారు. గాలి వారి పల్లెలో పుట్టి అమెరికాలోని డల్లాస్ నందు స్థిరపడిన వ్యాపారవేత్త ముప్పవరపు నాగరాజ నాయుడు ఆధ్వర్యంలోని ముప్పవరపు చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమలలో భాగంగా స్వంత ఊరు గాలి వారి పల్లె లో శుద్ధమైన త్రాగునీరు అందించే లక్ష్యంతో సుమారు 5లక్షల వ్యయంతో రోజుకు వెయ్యి లీటర్ల త్రాగునీరు అందించే మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. గాలి వారి పల్లి, పిచ్చిగుంట పల్లి, బొప్ప సముద్రం, బురుజు కాడ పల్లి గ్రామాల్లో దాహంతో గొంతెండుతున్న ప్రజల దాహర్తిని తీర్చడమే కాకుండా ఫ్లోర్కైడ్ రహిత నీటిని అందించాలన్న లక్ష్యం తో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగం.అంతే కాకుండా మారుమూల ప్రాంతమైన కెవి పల్లె మండలం నుండి అమెరికాకు వెళ్లే విద్యార్థులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ముప్పవరపు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సాయం అందిస్తున్న ట్రస్ట్ అధినేత నాగరాజ నాయుడు అభినందనీయుడని గ్రామ ప్రజలు కొనియాడారు. విదేశాల్లో స్థిరపడిన వారు తమ జన్మ భూమికి సేవ చేయడం ద్వారా ఋణం తీర్చుకోవాలని గ్రామ పెద్దలు కోరారు.ఈ కార్యక్రమం లో ముప్పవరపు ముత్యాలయ్య నాయుడు, ముప్పవరపు లక్ష్మి దేవి, గాలి నవీన్ నాయుడు, మద్దిపట్ల అంజి, గాలి బాబు నాయుడు, గాలి రవి నాయుడు, గాలి రమణయ్య నాయుడు, గాలి పెద్ద వెంకటరమణ నాయుడు,సోంపల్లి నరేష్, మద్దిపట్ల వినయ్, ఎంపీటీసీ గాలి రెడ్డెయ్య నాయుడు లు పాల్గొన్నారు.

## శామీర్ పేటలో భక్తులతో కిటకిట లాడిన శివాలయాలు





శామీర్‌పేట, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్): శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. బుధవారం ఉమ్మడి శామీర్ పేట మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. శామీర్ పేట మండలం, తూంకుంట మున్సిపల్, మూడు చింతలపల్లి మండలం లోని శివాలయాలు భక్తులతో రద్దీగా కనిపించాయి. మండల కేంద్రం శామీర్ పేట శ్రీభవాణి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రధానర్చకులు గడియారం మురళీధరశర్మ ఆధ్వర్యంలో ఐదుగురు వేదబ్రాహ్మణుల మంత్రోచరణల మధ్య స్వామివారికి ఉదయం నుంచి ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. అనంతరం స్వామివారి అలంకరణ, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాదం వితరణ చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల గోత్రనామాలతో అర్చనలు చేశారు. ఆలయం వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు పోలీసు బందోబస్తు చేపట్టారు. సాయంత్రం 4 గంటల నుంచి భక్తులు పెద్ద ఎత్తున స్వామివారి దర్శించుకుని ఉపవాస దీక్షలను విరమించారు. రాత్రి 8 గంటలకు శ్రీభవాణి రామలింగేశ్వర స్వామి కళ్యాణం భక్తుల కోలాహలం మధ్య నిర్వహించారు. రాత్రి జవహర్ నగర్ కు చెందిన సదాచారి భజన బృందం భజనలు చేయగా భక్తులు జాగరణ



## సీఎం సహాయ నిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ, ఫిబ్రవరి 26(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సుంకిశాల భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్ఓసి చెక్కు లక్షా 25 వేల రూపాయలు సుంకిశాల గ్రామస్తులైన జట్ట యాదగిరికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి శెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ సుంకిశాల గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి వీరస్వామి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఈర్లపల్లి మధు , అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## చెన్నారెడ్డిపల్లి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



**పలమనేరు, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** పలమనేరు నియోజకవర్గంలో శివరాత్రి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. పండుగను పురస్కరించుకొని శివాలయాలన్నీ భక్తులతో కిక్కిరిశాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు జరగగా శివన్నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. అదేవిధంగా ఆలయాల వద్ద పలువురు దాతలు విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం, తీర్థ ప్రసాదాలను పంపిణి చేశారు.

పెద్దపంజాణి మండలం రాయలపేట పంచాయతీ చెన్నారెడ్డి పల్లి గ్రామంలోని శివాలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీసమేతంగా పూజలు నిర్వహించి స్వామివారిని వేడుకున్నారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే దంపతులను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గణపేశ్వర స్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు

### పాలాభిషేకం చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**కూసుమంచి, ఫిబ్రవరి 26(నిఘా న్యూస్):** కాకతీయుల కాలంలో నిర్మించిన కూసుమంచి లోని ప్రఖ్యాత గణపేశ్వరాలయంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి బుధవారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి గర్భగుడిలో శివలింగానికి పాలాభిషేకం చేశారు. ఉభయ ఖమ్మం జిల్లాల ప్రజలకు అంతా మంచి జరగాలని మనసారా ఆకాంక్షించారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన పవిత్ర శైవ క్షేత్రాన్ని దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి, సీడీసీ చైర్మన్ ఎరబోలు సూర్యనారాయణ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, నాయకులు మంకెన వాసు,బారి శ్రీనివాస్, బండారుపల్లి శ్రీను, చెన్ను వెంకటరమణ, పెంద్ర అంజయ్య, చిలక బత్తిని రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కోటిలింగాలకు పోటెత్తిన జనం

## పూజలు చేసిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**కారేపల్లి, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** కారేపల్లిమండలంకోటిలింగాలలో మహాశివరాత్రిని పురస్కరించుకోని బుధవారం ప్రారంభమైన జాతరకు జనం పొట్టెవత్తారు. ఉదయం నుండే జనం ఆలయానికి చేరుకోని దర్శనంకు క్యూ కట్టారు. ఆదివాసీల పర్యవేక్షణలో ఆనాధిగా కోటిలింగాల జాతర సాగుతుంది. ఆలయ చ్కెర్మన్ అలెం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాతరకు ఏర్పాట్లు చేశారు. ఈ జాతరకు ఇల్లందు, కారేపల్లి, కామేపల్లి, గార్ల, బయ్యారం, టేకులపల్లి మండలాలకు చెందిన వారు అధిక ప్రాధాన్యత ఇస్తారు. భక్తులు మైలలు తీర్చుకోవటానికి, పుణ్యస్నానాలు ఆచరించటానికి పెద్దసంఖ్యలో వచ్చారు. భక్తులు తెల్లావారుజాము నుండే ట్రాక్టర్లు, ఆటోల్లో కోటిలింగాల చేరుకోని ఆలయ సమీపంలో చెట్ల నీడన ప్రత్యేక గుడారాలు వేసుకోని వంటావార్పు చేసుకున్నారు. కోటి లింగాల గర్భగుడి, 108 శివలింగాల సముహం, భక్త కన్నప్ప, నాగదేవత, శివయ్య పాదలు వద్ద భక్తులు పాలాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటిలింగాల ఏరు వద్ద స్వయంభుడిగా వెలిసిన శివుడి పాదాలాకృతికి కాకతీయుల కాలం నుండి విశేష పూజలు జరుగుతున్నాయి. భూమి నుంచి వచ్చే భూగంగాజలం కోసం భక్తులు పోటీలు పడ్డారు.

### ఆలయంలో పూజలు చేసిన వైరా ఎమ్మెల్యే..

కోటిలింగాల జాతరకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ హాజరై నారు. ఇల్లందు మార్గంలో ఎమ్మెల్యే ఆలయానికి చేరుకొని పూజలు నిర్వ హించారు. ఎమ్మెల్యేకు ఆలయ చ్కెర్మన్ అలెంవెంకటేశ్వర్లు స్వాగతం ఫలికారు.పూజ అనంతరం జాతరను కలియ తిరిగారు. భక్తులతో ఆలయ విశేషాలను అడిగితెలుసుకున్నారు. సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్.రాజారాం ఆధ్వర్యంలో పోలీసులు బంద్ బస్తు నిర్వహించి ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.దేవదాయశాఖ ఆధ్వర్యంలో గేటుకారేపల్లి శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే హాజరై పూజలు చేశారు.ఈ కార్యక్రమాలలో ఈవో కే.వేణుగోపాలాచార్యులు, పర్సా ట్రస్ట్ చ్కెర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామా రావు,సోసైటీ చ్కెర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, డ్కెరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, దేగల ఉపేందర్, నాయకులు పగడాల మంజుల, బానోత్ రాంమ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు మేదరి వీరప్రతాఫ్, గుగులోత్ భీముడు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను, దారావత్ వినోద్, అజ్మీర ఈరు, ఎండీ. యాకూబ్‌అలీ, హేమలత, తోటకూరి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## కోటిలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు



**రామచంద్రాపురం, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** మండలంలో మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలు భక్తులతో కటికటలాడాయి. హర హర మహాదేవ శంభో శంకరా, శివనామ స్మరణలతో మారుమోగాయి. రాయల చెరువు కట్ట కింద ఉన్న శ్రీ జలకంఠేశ్వర స్వామి, కామాక్షి సమేత కోటిలింగేశ్వర స్వామి ఆలయంలో నాలుగు గంటలకు శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, పట్టు వస్త్రాలు, పుష్పాలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి ఎనిమిది గంటలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి శ్రీ వెంకటేశ్వర నాటికల మంటలు వారిచే ద్రౌపదీ మానసంరక్షణ అనే పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించారు. చెక్కల భజనలు, కోలాటాలు, హరే రామ హరే కృష్ణ భజనలు , హరికథ కాలక్షేపాలు నిర్వహించారు. భక్తులు వివిధ ప్రాంతాల నుండి విశేషంగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ దర్శనాన్ని భక్తులకు కల్పించారు. శివాలయాలు వద్ద స్థానిక ఎస్సై రామాంజనేయులు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీ జలకంఠేశ్వర స్వామికి తహసిల్దార్ కే. వెంకటరమణ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

## ప్రతి ఓటరుతో ఓటు వేయించాలి

### కూటమి నాయకులకు సూచించిన క్లస్టర్ ఇంచార్జ్



**గోకవరం, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** నేటి గురువారం ఉదయం 8 గంటల నుండి ఎమ్మెల్సీ పోలింగ్ ప్రారంభం కానున్న తరుణంలో కూటమి నాయకులు అప్రమత్తమైనారు. ఇందులో భాగంగా గోకవరం మండలం క్లస్టర్ ఇన్చార్జ్ కన్నబాబు మండల కూటమి నాయకులకు పలు సూచనలు చేశారు. ప్రతీ ఎమ్మెల్సీ ఓటర్ ను పోలింగ్ స్టేషన్ కు తీసుకువచ్చి ఓటు వేయించుకునే బాధ్యత కూటమి నాయకులు భుజాన్న వేసుకోవాలన్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను గుర్తించి వారిని ఓటింగ్ కు రప్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పోల్ మేనేజ్మెంట్ పై పార్టీ నాయకులు దృష్టి సారించాలని తెలియజేశారు. ఇందులో భాగంగా బూత్ ఏజెంట్లకు పలు సూచనలు చేసిన కన్నబాబు. బూత్ ఏజెంట్లు రెండు పాస్ ఫోటోలు, ఓటర్ ఐడి తీసుకువెళ్లాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి నీరు ఆహారం వంటి పదార్థాలను తీసుకెళ్లరాదని, ఒక పెన్ను, రెండు వైట్ పేపర్లు తీసుకువెళ్లాలన్నారు. ఉదయం ఎనిమిది గంటలకు పోలింగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో బూత్ ఏజెంట్లు ఒక గంట సమయం ముందే పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. 1,2,3,... మార్క్ షీట్ లోపలికి తీసుకు వెళ్లాలన్నారు.పోల్ ప్రారంభానికి సంబంధించిన డిక్లరేషన్ పై సంతకం చేసిన తర్వాత ప్రిసైడింగ్ అధికారి సూచించిన నిర్ణీత సీటులో మాత్రమే కూర్చోవాలన్నారు. మార్క్ షీట్ లో సీరియల్ నెంబరు చదివినప్పుడల్లా మార్క్ చేసుకోవడం తప్పనిసరన్నారు. మార్కు చేసుకున్న పేపర్ ను రెండు గంటలకు ఒకసారి బయటకు వచ్చి టెలిగ్రామ్ యాప్ ద్వారా అప్లోడ్ చేయాలన్నారు. పోలింగ్ పూర్తయ్యాక ఫారం 16 తీసుకొని మాత్రమే బయటికి రావాలని కన్నబాబు బూత్ ఏజెంట్లకు సూచించారు.

## విజయ' బ్రాండ్ పేరిట నకిలీ పాల విక్రయం



**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** కొన్ని ప్రైవేటు సంస్థలు 'విజయ' పేరుతో నకిలీ పాలను విక్రయిస్తున్నాయని విజయ తెలంగాణ డెయిరీ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తెలిపారు. విజయ బ్రాండింగ్ పేరు, లాఫింగ్ కౌ లోగోను వాడుకుంటూ పాలను విక్రయించే హక్కు జిల్లా యూనియన్లు, ప్రైవేటు సంస్థలకు లేదని చెప్పారు. విజయ బ్రాండ్ ను ప్రైవేట్ డెయిరీలు వినియోగించడం చట్టరీత్యా నేరమని హైదరాబాద్ లో జరిగిన విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు.

## పేరుకే పరిమితమైన కస్తూర్బా హాస్టల్ మహిళా చైర్మన్

### కనీస సమాచారం అందించని పాఠశాల, ప్రిన్సిపల్ విద్యాశాఖ



**మద్దూర్, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** గ్రామ మహిళ సంఘాలలో ఉన్న వారికి పాఠశాలలకు చైర్మన్ నియ మించారు. కానీ వారి ని పాఠశాల, గురుకాలలో ఎక్కడ కూడా వారికి గౌరవం లేదని, ఏదైనా పాఠశాలలు కార్యక్రమాలు జరిగిన వారికి సమాచారం ఇవ్వడం లేదని, అలాగే వారికి ఆ కార్యక్రమంలలో భాగం పంచుకునే అవకాశం లేదు. ఏంటి మాకు సమాచారం లేదు అని అడిగితే చెర్మెన్ కి ఎందుకు సమాచారం ఇవ్వాలి అని మాకు అలా ఏమీ నియమ నిబంధనలు లేవని ప్రిన్సిపల్ అంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మండల విద్య అధికారులకు సమాచారం ఇచ్చిన కూడా పట్టించుకోని సందర్భం ఉందని అన్నారు. ఈ మధ్యనే జిల్లా కలెక్టర్ కేజీబీవీ పాఠశాలలో సందర్శించారు. కానీ అలాంటి సందర్భంలో కూడా ఒక చెర్మెన్ కి సమాచారం ఆహ్వానం కూడా అందలేదని, అలాంటప్పుడు చైర్మన్లను ఎందుకు నియమించాలని పెదిరిపాడు గ్రామానికి చెందిన కస్తూర్బా పాఠశాల చైర్మన్ మీనా కుమారి మండిపడ్డారు. పేరుకే చైర్మన్ అయితే ఎందుకని చైర్మన్ అన్న తర్వాత అక్కడి బాధ్యతలను పాఠశాలలో జరిగే కార్యక్రమాలలో భాగస్వామి కావాల్సి ఉంటుంది. కానీ పెదిరిపాడు కస్తూర్బా గాంధీ పాఠశాలలో నేను చైర్మన్ అయినప్పటినుండి ఇప్పటివరకు కూడా ఎలాంటి కార్యక్రమాలు జరిగిన ఆహ్వానం కానీ అందులో భాగస్వామి అయ్యే అవకాశం కూడా కల్పించడం లేదని ఆమె మీడియాతో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, మహిళ చైర్మన్ లకు తగిన గౌరవం ఇచ్చామని వారికి సమాజంలో గుర్తింపు ఉండే విధంగా పాఠశాలలో హక్కులను కల్పించామని చెప్పడం జరిగిందని అన్నారు. కానీ పేదిరిపాడ్ గ్రామంలో అది ఎక్కడ కూడా అమలు జరగడం లేదని, పేరుకే మహిళ చైర్మన్లు కానీ వారికి ఎందులో కూడా భాగస్వామ్యం లేనట్టు పోతుందని అన్నారు. చైర్మన్లు పేరుకు కాకుండా వారికి తగిన గౌరవం ఇవ్వాలని ఆమె కోరారు. వివరణ కోసం కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ గౌరమ్మకు ఫోన్ చేసిన ఆమె స్పందించలేదు.




అంబర్ పేట పరిసర ప్రాంతాలలోని పలు దేవాలయాలలో శివరాత్రి పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ పద్మావతి రెడ్డి దంపతులు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేత దుర్గాప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– అంబర్‌పేట, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):

## స్వయంభుగా కొలువైన పోతురాజు గుడిలో శివరాత్రి వేడుకలు




**అశ్వారావుపేట, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండలం తిరుమలకుంట కాలనిలో స్వయంభుగా కొలువైన పోతురాజు గుడి వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి.బుధవారం వేకువజాము నుంచే భక్తులు చేరుకుని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకమైన పూజలు, అభిషేకాలు నాగేంద్రుని పుట్ట వద్ద భక్తులు పూజలు చేశారు.

గుట్ట మధ్యలో స్వయంభుగా కొలువైన పోతురాజు స్వామివారికి తరాలు మారినా పూజా విధానాలలో ఎటువంటి లోపాలు లేకుండా కుటుంబ సభ్యులతో ప్రతిఏటా మహాశివరాత్రి రెండు రోజుల ముందు గానే పూజలు చేస్తూ ఉంటారు. ఈ కొలువైన పోతురాజు వద్ద పూజలు చేయడం ద్వారా అన్ని శుభాలు జరుగుతాయన్న ప్రగాఢ నమ్మకం కుటుంబ సభ్యులతో పాటు భక్తులకు సైతం ఉంది. ఈ క్రమంలోనే ఈ చుట్టుపక్కల ప్రజలు తిరుమలకుంట కాలనీ చేరుకుని పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో 15వ వార్షికోత్సవ శ్రీశ్రీశ్రీ స్వయంభుగా వెలసిన గట్టు పోతురాజు జాతర మహొత్సవములు మూడు రోజులు పాటు గట్టు పోతురాజు జాతర మహొత్సవం సందర్భంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు తదితరాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చెయ్యడం జరుగుతుంది. భక్తులు చూడటానికి గుడి ప్రాంగణంలో కోలాటం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం దాహార్తిని తీర్చేందుకు నీటి కుళాయిలతో పాటు దాతల సహాయంతో ప్రతి యేటా అన్నసంతర్పణ సిద్ధం చేస్తారు. ఎంతో పురాతన చరిత్ర ఉన్న ఈ గుట్ట మధ్యలో స్వయంభుగా కొలువైన పోతురాజు దర్శనం కోసం భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడం విశేషం.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు.. మడకం వెంకటేశ్వరరావు, కోర్స శ్రీను, మడకం అంజి, కాక బొంజారావు, పొట్టా పరమేష్, మడకం రాజు, మడకం నాగు, కాకా ఈశ్వరమ్మ, పొట్టా శంకురమ్మ, కనివి జోగామ్మ, మడకం ఈశ్వరమ్మ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీలకు ఎన్నిక భారీగా ఏర్పాట్లు

**అమరావతి, ఫిబ్రవరి 26(నిఘా న్యూస్):** రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం జరుగనున్న ఎన్నికకు ఏర్పట్లు పూర్తి చేశారు. అధికారులు బ్యాలెట్ పత్రాలతో తమ ప్రాంతాలకు తరలి వెళ్లారు. ఇందుకోసం ఎన్నికల సంఘం భారీగా ఏర్పాట్లు చేసింది. ప్రధాన పక్షాల అభ్యర్థుల మధ్య పోటీ హెూరాహెూరీగా ఉంది. ఉమ్మడి గుంటూరు–కృష్ణా, తూర్పు–పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రులు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ గురువారం జరగనుంది. గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రచారం జరగడంతో ప్రాధాన్యం నెలకొంది. మంగళవారం సాయంత్రంతో ప్రచారం ముగిసింది. ఈ ఎన్నికల్లో అధికార కూటమి తరపున రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు తెదేపా అభ్యర్థులు బరిలో ఉన్నారు. వారికి రెండుచోట్లా పీడీఎఫ్ నుంచి గట్టిపోటీ ఎదురవుతోంది. ఈ రెండు స్థానాల్ని దక్కించు కునేందుకు కూటమి పార్టీలు సర్వశక్తులూ ఒడ్డి ప్రచారం చేశాయి. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల్లో ముగ్గురు ప్రధాన అభ్యర్థుల మధ్య పోటీ నువ్వా నేనా అన్నట్టుగా ఉంది. అక్కడ ఏపీటీఎఫ్ అభ్యర్థికి అధికార కూటమిలోని తెదేపా, జనసేన పార్టీలు మద్దతు ప్రకటించాయి. కొందరు భాజపా నాయకులు మాత్రం పీఆర్‌టీయూ అభ్యర్థికి మద్దతిస్తున్నారు. వైకాపా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంది. ఉమ్మడి గుంటూరు–కృష్ణా పట్టభద్రుల నియోజకవర్గం, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ప్రస్తుత ఎమ్మెల్సీలు కేఎస్ లక్ష్మణరావు, పాకలపాటి రఘువర్మ మరోసారి అదృష్టాన్ని పరీక్షించు కుంటున్నారు. ఉమ్మడి తూర్పు–పశ్చిమగోదావరి పట్టభద్రుల స్థానానికి అత్యధికంగా 35 మంది, కృష్ణా–గుంటూరు స్థానానికి 25 మంది, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ స్థానానికి పదిమంది పోటీలో ఉన్నారు. ఉత్తరాంధ్రలో నువ్వానేనా అన్నట్లుగా పోటీ ఉంది. ఇక్కడ ప్రస్తుత ముగ్గురి మధ్య పోటీ నువ్వా నేనా అన్నట్టుగా ఉంది. రఘువర్మ తరఫున ఉత్తరాంధ్రలోని కొన్ని ఉపాధ్యాయ సంఘాలతో పాటు, తెదేపా, జనసేన పార్టీల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యనేతలు పనిచేస్తున్నారు. బరిలోంచి వైదొలగిన సుంకరి శ్రీనివాసరావు రఘువర్మకు మద్దతుగా నిలిచారు. పీఆర్‌టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడిని ఆరెస్సెస్‌తో సంబంధం ఉన్న ఒక ఉపాధ్యాయ సంఘం బలపర్చడంతో మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ సహా మరికొందరు భాజపా నేతలు ఆయనకు మద్దతిస్తున్నారు. విజయనగరం జిల్లాలో ఈ ఇద్దరు అభ్యర్థుల వర్గీయులు మొదటి ప్రాధన్యత ఓటు ఒకరికి, రెండో ప్రాధన్యతా ఓటు మరొకరికి పరస్పరం వేసుకునేలా ఒప్పందం కుదుర్చుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. శ్రీకాకుళం జిల్లాలో యూటీఎఫ్ బలంగా ఉంది. గత ఎన్నికల్లో రఘువర్మకు యూటీఎఫ్ మద్దతివ్వగా, ఈసారి యూటీఎఫ్ నుంచే అభ్యర్థి బరిలోకి దిగడంతో ఆయన విజయావకాశాలపై కొంత ప్రభావం పడుతుందని భావిస్తున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి, పీడీఎఫ్ అభ్యర్థుల మధ్య పోటీ రసవత్తరంగా మారింది. అధికార కూటమి తరఫున బరిలో నిలిచిన తెదేపా నేత పేరాబత్తుల రాజశేఖరం విజయానికి ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన తెదేపా, జనసేన, భాజపా నాయకులు గట్టిగా పనిచేస్తున్నారు. పీడీఎఫ్ అభ్యర్థి డీవీ రాఘవుల్ని గెలిపించేందుకు సీపీఎంతో పాటు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు కృషిచేస్తున్నాయి. గత ఎన్నికల్లోలా భారీ ప్రచారాలు, విందులు వినోదాల హడావుడి ఈసారి లేదు. చాపకింద నీరులా అభ్యర్థులు ప్రచారం కొనసాగించారు. ధనప్రభావం కొంచెం ఎక్కువే ఉంది. కృష్ణా–గుంటూరు స్థానంలో హెూరాహెూరీ పోటీ ఉంది. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం ఎన్నిక ఆసక్తికరంగా మారింది. బరిలో 25మంది ఉన్నా ప్రధానంగా కూటమి అభ్యర్థి, తెదేపా సీనియర్ నేత, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పీడీఎఫ్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మధ్యే ఉంది. ఎన్నికల ప్రకటన వెలువడక ముందే ఆలపాటి అభ్యర్థిత్వం ఖరారు కావడంతో ఆయన అన్నింటా ఒకడుగు ముందే ఉన్నారు. అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో తెదేపా, జనసేన, భాజపా నాయకుల్ని ఒకతాటిపైకి తెచ్చి వారి అండతో ఓటర్ల మద్దతు కూడగట్టారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న కేఎస్ లక్ష్మణరావు పీడీఎఫ్ తరఫున ఐదోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఉపాధ్యాయ సంఘాలు, వామపక్షాలు, ప్రజాసంఘాలు, కార్మిక సంఘాల్లో పట్టు ఉండటం లక్ష్మణరావుకు కలిసొచ్చే అంశం. పోటీపరీక్షలకు శిక్షణ ఇచ్చిన అనుభవం ఉండటంతో పట్టభద్రులతో నేరుగా సంబంధాలు ఉన్నాయి. వామపక్ష అనుబంధ సంఘాలు లక్ష్మణరావు తరఫున ప్రచారం చేయడంతో ఎక్కువమందిని కలవగలిగారు. కూటమి అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తారన్న నమ్మకం. విస్తృతంగా ఓటర్ల నమోదు చేపట్టి, ఇంటింటి ప్రచారం చేయడం. ఎస్టీయూ, నోబుల్ టీచర్స్ అసోసియేషన్, టీఎన్‌యూఎస్, ఏపీటీఎఫ్, ఆఎ÷%–%టా తదితర సంఘాల మద్దతు. మూడు దశాబ్దాలకుపైగా రాజకీయాల్లో ఉండడం, ఎమ్మెల్యే, మంత్రిగా పలువురితో పరిచయాలు కలసి వస్తున్నాయి.

# శివరాత్రి వేడుకల్లో భట్టి దంపతుల పూజలు




- **రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, రాహుల్ గాంధీ పేరిట పూజలు**
- **జాతరలో చిన్న నాటి మిత్రులతో కలసి మిఠాయిలు కొనుక్కొని సందడి**

**మధిర, ఫిబ్రవరి 26(నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రజలు సుబీక్షంగా ఉండాలని, ప్రపంచంలో తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా వారంతా క్షేమంగా ఉండాలని,అభివృద్ధి చెందాలని ఆ శివపార్వతులను వేడుకున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.బుధవారం ఆయన సతీమణి నందినితో కలిసి స్వగ్రామమైన వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలోని పురాతన శివాలయంలో, మధిర నియోజకవర్గ కేంద్రంలో నీ శివాలయంలో, చింతకాని మండలం నేరేడ, ముదిగొండ మండలం వల్లభి శివాలయాల్లో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ కుటుంబం పేరిట దేవాలయాల్లో పూజలు చేయించారు. ముదిగొండ మండలం వల్లభి గ్రామంలో రాహుల్ గాంధీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రులందరి పేరుపేరునా డిప్యూటీ సీఎం పూజలు చేయించారు. వారంతా సుభిక్షంగా ఉండాలని, మంచి కీర్తిని గడించాలని డిప్యూటీ సీఎం పూజలు చేయించారు. ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి శివపార్వతుల ఆశీస్సులు ఉండాలని ఆయన పూజలు నిర్వహించారు. స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురంలో శివపార్వతుల పూజ అనంతరం జాతరలో ఏర్పాటు చేసిన దుకాణాల్లో చిన్ననాటి మిత్రులతో కలియ తిరిగారు. మిఠాయిలు కొనుగోలు చేసి మిత్రులకు పంచుతూ ఆనందంగా గడిపారు. ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


## శివనామ స్మరణంతో మారుమోగిన శివాలయాలు

### శివాలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి



**తాండూరు, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని తాండూరు నియోజకవర్గంలోని శివాలయాలు అన్ని భక్తులతో కిటకిటలాడినాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి భావనతో శివాలయాలను దర్శించుకున్నారు. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి బషీరాబాద్ మండలం పరిధిలోని నావంద్గి గ్రామ శివారులోని సంగమేశ్వర దేవాలయాన్ని సందర్శించి, శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలకు అందరికీ మహాశివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్, మాజీ వార్డు సభ్యులు సిద్ధు, ఆలయ కమిటీ సభ్యులు, తదితర నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఓటర్ల వద్దకు పర్సనల్ ప్రచారం



### ఎమ్మెల్సీ అభ్యర్థుల అంతర్గత ప్రచారం ముమ్మరం

### సార్వత్రిక ఎన్నికలను మించిన ప్రచారం

### ఓటర్లను ఆకట్టుకునేందుకు వ్యక్తిగత హామీలు

**కరీంనగర్, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం మంగళవారంతో ముగిసింది. దీంతో పోటీలో ఉన్న ఎమ్మెల్సీ అభ్యర్థులు వ్యక్తిగతంగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. లిస్టు ప్రకారం అభ్యర్థులను వద్దకు వెళ్లి తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వేడుకుంటున్నారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు శతవిధాల ప్రయత్నాలు ముమ్మరం చేశారు. కొందరు అభ్యర్థులు ఎమ్మెల్సీ ఓటర్ లిస్ట్ ఆధారంగా మిస్డ్ కాల్ చేస్తూ.. ఓటర్లను కలుస్తూ తనకే మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పలు విధాలుగా ఆకట్టుకుంటున్నారు. తాయిలాల పేరుతో ఓటర్లను మభ్యపెడుతున్నారు. గురువారం ఉదయం ఎన్నికలు మొదలుకానున్న నేపథ్యంలో అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఎలాగైనా ఈసారి ఎన్నికల్లో గెలవాలని పలువురు నువ్వా నేనా అనే విధంగా అంతర్గత ప్రచారం నిర్వహిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలను తలదన్నేలా ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎలక్షన్స్ ప్రచారం ఉందని పలువురు పేర్కొంటున్నారు. అయితే ఓ జాతీయ పార్టీ అభ్యర్థి నాయకులను పట్టించుకోవడంలేదని, వ్యక్తిగతంగా మిస్డ్ కాల్ ఇస్తూ ఓటర్లను కలుస్తున్నాడని ప్రచారం సాగుతోంది. దీంతో ఆ అభ్యర్థిపై ఆ పార్టీ నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఏదేమైనప్పటికీని గురువారం నిర్వహించే ఎలక్షన్ కోసం అధికారులు ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారు.

## పోలీసుల అదుపులో పోసాని

### ఏపీకి తరలించేందుకు కసరత్తు



**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** వైసీపీ మద్దతు దారుడు, సినీ నటుడు పోసాని కృష్ణమురళిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఏపీలో ఆయనపై పలు కేసులు నమోదైన నేపథ్యంలో రాయచోటి పోలీసులు రాయదుర్గంలోని మై హోమ్ భుజా అపార్ట్మెంట్లో ఉన్న అతడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఏపీకి తరలిస్తున్నారు. కాగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేశ్పై అనుచిత వ్యాఖ్యలు చేశారని పోసానిపై పలుచోట్ల కేసులు నమోదయ్యాయి.

# అవినీతి అధికారిని కాపాడుతున్న కలెక్టర్

- బీసీ సంక్షేమ అధికారి సుబ్బారెడ్డిని సస్పెండ్ చేయాలి
- ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్




**పెబ్బేరు, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** వనపర్తి వైద్య కళాశాల హాస్టల్ అద్దె నిధుల దుర్వినియోగంపై పూర్తి ఆధారాలతో వనపర్తి జిల్లా కలెక్టర్, బీసీ వెల్ఫేర్ కమీషర్ పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికీ ఫిర్యాదు చేయనున్నట్లు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్ తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డి అవినీతి అక్రమలపై రాష్ట్ర కమిషనర్ కు ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్నా చర్యలు మాత్రం లేవు, విచారణ కు వచ్చినా రాష్ట్ర అధికారి జిల్లా అవినీతి అధికారితో ములకత్ అయినట్లు ఆయన ఆరోపించారు. విచారణ రిపోర్టు బయట పెట్టకుండా ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై మాకు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆయన అన్నారు. వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థినుల వసతి కోసం కేటాయించిన అద్దె నిధులను అధికారులు దుర్వినియోగం చేశారని పిడిఎస్ యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్ ఆరోపించారు. 13 లక్షల 780 రూపాయలు ప్రభుత్వం నిధులు విడుదల చేయగా, ఈ నిధులను చట్టవిరుద్ధంగా ప్రయోజనాలకు మళ్లించారని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని, నిధుల దుర్వినియోగంపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2016లో జారీ చేసిన ఆర్సి నెంబర్ బిసి1/1134/92, 27-09-2016 ఉత్తర్వులను సైతం అధికారులు తప్పుదోవ పట్టించారని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ఖజానా లేక ప్రభుత్వం విలవిలలాడుతుంటే, జిల్లా బీసీ అధికారి అక్రమాల అవినీతి తో కళకళలాడుతున్నారు. పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కొండనాగుల్లో జరిగిన అక్రమాలపై ఏసీబీ కేసు నమోదు చేశారు. కానీ కొంతమంది అవినీతి రాష్ట్రస్థాయి అధికారుల వల్ల బీసీ సంక్షేమ అధికారిగా బీరం సుబ్బారెడ్డి అక్రమంగా జిల్లా పదవి పొందాలని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నుంచి ఒక్కొక్కరి దగ్గర 50 వేల రూపాయలు లంచం తీసుకొని నియమించినట్లు ఆయన ఆరోపించారు. ప్రభుత్వ వసతి గృహంలో విద్యార్థులకు సేవలు అందించే ఉద్యోగులను తన సొంత ఇంట్లో పని మనిషిగా కార్ డ్రైవర్ గా మరొకరిని నియమించుకొని ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టాడని ఆయన ఆరోపించారు. అదే విధంగా బీసీ కార్పొరేషన్ నిధులు వడ్డీ డబ్బులు 25 లక్షల రూపాయలు స్వాహా చేసినట్లు ఆయన తెలిపారు. వసతి గృహ భవనాన్ని మెడికల్ కాలేజ్ హాస్టల్ కు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ కిరాయి డబ్బులు లక్షల రూపాయలు సొంత ఇంటి వ్యవహారంలా, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అవినీతికి పాల్పడినట్లు ఆయన ఆరోపించారు. ఆధారాలతో సహా రాష్ట్ర కమిషనర్ ఫిర్యాదు చేస్తే కమిషనర్ జిల్లాలో కలెక్టర్ సస్పెండ్ చేయకుండా ఆయనను కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. వెంటనే ఉన్నత అధికారులు చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు కార్యదర్శి సాయికృష, రాకేష్, ప్రవీణ్, బీచుపల్లి, రవీందర్, వేణుగోపాల్, రాజారెడ్డి, చరణ్ తేజ, గణేష్, శ్రీనివాస్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం

- రాజన్నను సందర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్
- వేములవాడలో శివరాత్రి సందడి
- భారీగా తరలివచ్చిన భక్తజనం
- రాజన్న సేవలో ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్



**వేములవాడ, ఫిబ్రవరి 26(నిఘా న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచే రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోడె మొక్కులు సమర్పించుకుని రాజన్న దర్శనం చేసుకున్నారు. శివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సందర్శించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. రాజన్న దర్శనం అనంతరం బండి సంజయ్ విరీడియాతో మాట్లాడుతూ 'మహా శివరాత్రి సందర్భంగా రాజన్నను దర్శనం చేసుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. దక్షిణ కాశీగా పిలువబడే రాజన్న ఆలయానికి వివిధ రాష్ట్రాలు, దేశాల నుండి కూడా భక్తులు వస్తున్నారు. మహాశివరాత్రి ఏర్పాట్లు చాలా బాగున్నాయి. ఈఓ, సిబ్బంది, సేవ సంస్థలను అభినందిస్తు న్నాను. ఇదే స్ఫూర్తితో చివరివరకు భక్తులకు సౌకర్యాలు కొనసాగించాలని సూచించారు. వేములవాడ రాజన్న ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. భక్తులు ప్రధాన ఆలయంలో గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోంది. దాంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అర్ధరాత్రి నుంచే క్యూలో 6 గంటల పాటు వేచి ఉన్నప్పటికీ దర్శనం కాలేదని, ప్రధాన ఆలయంలోకి అనుమతించలేదని కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం కాకుండానే శిఖర దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. వీఐపీలు, అధికారులు అధిక సంఖ్యలో బంధువులకు నేరుగా దర్శనం చేయిస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి దర్శనం కోసం భక్తులు తరలి వచ్చారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనాలను అందించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామి వారి దివెనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఇవో పేర్కొన్నారు.

## నాడు విషపు రాతలు రాసిన మేధావులు

- ఎస్ఎల్బీసీ విషయంలో మాత్రం నోరెత్తడం లేదు
- రేవంత్ ఢిల్లీ పర్యటనతో ఒరిగేదేమీ లేదు : కేటీఆర్




**హైదరాబాద్, ఫిబ్రవరి 26(నిఘా న్యూస్):** సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లు ఢల్లీ టూర్‌కు వెళ్లిన తెలంగాణకు ఒరిగేదేమీ లేదని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. 36 సార్లు ఢల్లీకి పోయినా మూడు రూపాయలు తెచ్చింది లేదని విమర్శించారు. ఎస్ఎల్బీసీ సొరంగం కూలి 8 మంది కార్మికులు చిక్కుకుంటే.. ఎన్నికల ప్రచారంలో మునిగి తేలావని మండిపడ్డారు. మూడు నెలలుగా జీతాల్లేక అల్లాడుతున్నామని కార్మికులు వాపోతుంటే ఎన్నికల ప్రచారం ముగించుకుని నిమ్మలంగా మళ్లీ హస్తిన బాటపట్టావని అన్నారు. సొరంగంలో సహాయక చర్యలు ఒక్కడుగు ముందుకు.. వందడుగులు వెనక్కి అన్నట్లుగా ఉందని కేటీఆర్ విమర్శించారు. అక్కడ ఆక్సిజన్ లేదు.. కన్వేయర్ బెల్టు తెగిపోయిందని తెలిపారు. 96 గంటలు దాటినా ఒక్కడుగూ ముందుకు పడటం లేదని తెలిపారు. కాళేశ్వరం పర్రెల మీద శ్రీశైలం అగ్నిప్రమాదం మీద కారు కూతలు కూసి, విషపు రాతలు రాసిన మేధావుల నోళ్లు ఎస్ఎల్బీసీ విషయంలో మాత్రం నోరెత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హస్తిన యాత్రలు మాని. ఆ కార్మికుల గోడు వినాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. ఆ సొరంగంలో చిక్కుకున్న కార్మికుల కుటుంబాలకు ధైర్యాన్ని ఇవ్వాలని అన్నారు. అక్కడ చిక్కుకున్నవి సాధారణ ప్రాణాలు కాదు, ఈ జాతి సంపద అని స్పష్టం చేశారు.



## ఉప్పల్ చేరుకున్న నరసింహస్వామి అఖండ జ్యోతి

**ఉప్పల్, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి 30వ అఖండ జ్యోతి పాదయాత్రలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అఖండ జ్యోతి పాదయాత్ర ఉప్పల్ కు చెందిన మేకల సుధాకర్ రెడ్డి, మేకల రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. శుక్రవారం రాత్రి రథం ఉప్పల్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి, మిగతా కాంగ్రెస్ నేతలు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి అఖండ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ అఖండ పాదయాత్ర లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల సుధాకర్ రెడ్డి, తెల్కల మోహన్ రెడ్డి, సుధాకర్ షెట్టి మేకల రామకృష్ణ రెడ్డి బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి పాలడుగు లక్ష్మణ్ తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు.

## కీసరలో వీఐపీ, పోలీసు బంధువులకే ప్రాధాన్యత

- రూ.500 టికెట్ భక్తులను సైతం గాలికి వదిలేసిన వైనం
- మూడు గంటలైనా మూడు అడుగులు కదలని సాధారణ భక్తుల క్యూ లైన్
- తాగునీటికి ఇబ్బంది పడ్డ భక్తులు



**కీసర, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** మహాశివరాత్రి సందర్భంగా కీసరగుట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా వీఐపీలకు, విఐపి బంధువులకు ఎక్కువ ప్రాధాన్యత శీఘ్రదర్శనం కోసం 500 రూపాయలు టికెట్ భక్తులకు దర్శన భాగ్యానికి ఇబ్బందులు కలగడంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. కీసరగుట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా శివరాత్రి రోజున రామలింగేశ్వర స్వామి దర్శించుకుంటే మంచి జరుగుతది అన్న ఉద్దేశంతోటి వేలాదిమంది భక్తులు దేశం నలుమూలల నుండి వచ్చే అవకాశం ఉంటుందని, దానికి తగినంత ఏర్పాట్ల విషయంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని భక్తులు మండిపడ్డారు. కీసరగుట్టలో పోలీసుల హడావిడి ఎక్కువగా ఉండడంతో క్యూ లైన్ లో వచ్చే భక్తులకు నీటి సౌకర్యం ఏర్పాటు చేయక ఇబ్బందులు పడ్డారు. ఇలాంటి ఏర్పాట్ల విషయంలో వివిధ ప్రాంతాల ప్రజలకు, ఉన్నతాధికారులకు తెలియకుండా ఉండాలని పాసుల జారీలో నిర్లక్ష్యం వహించారని వచ్చిన కథనాలు ప్రకారం తెలుస్తుంది. భక్తులకు నీటి సౌకర్యం వివిధ రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం, అధికారులు విఫలమాయ్యారని, సరైన నిధులు కేటాయించలేదని భక్తజనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దర్శనానికి వచ్చిన ఒక భక్తున్ని వివరణ కోరగా 500 రూపాయల శీఘ్రదర్శన టికెట్ తీసుకొని దర్శనానికి వచ్చిన భక్తులను మూడు గంటలైన మూడు మీటర్లు జరగకుండా విఐపి ల బంధువులు, పోలీసుల బంధువులను దర్శనానికి అనుమతించడంతో పెద్ద ఎత్తున నిలిచిపోయినందుకు భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు సదుపాయాల విషయంలో నిర్లక్ష్యం వహించిన అధికారుల, పోలీస్ శాఖ విధి నిర్వహణ అధికారులపై చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించారు.



# రెండోరోజూ ముగిసిన పోలీసు కస్టడీ

- మైనింగ్ తవ్వకాలు తెలియదని సమాధానం
- సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపులపై ఆరా




**విజయవాడ, ఫిబ్రవరి 26 (నిఘా న్యూస్):** మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రెండో రోజు విచారణ ముగిసింది. పోలీసులువంశీని 20ప్రశ్నలు పైగా సంధించారు. నిన్నటి లాగే పోలీసులు అడిగిన కొన్ని ప్రశ్నలకు నాకు తెలియదు, సంబంధం లేదు అంటూ వంశీ సమాధానం చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో మైనింగ్ అక్రమా తవ్వకాలు జరిపారా అని వంశీని పోలీసులు ప్రశ్నించినట్టు సమాచారం. మైనింగ్‌కి తనకు ఎలాంటి సంబంధం లేదని, కావాలనే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని సమాధానం ఇచ్చినట్టు సమాచారం. మంగళవారం పోలీసులు అడిగిన ప్రశ్నలకు వంశీ సరైన సమాధానం చెప్పలేదు. దీంతో బుధవారం టెక్నికల్ ఎవిడెన్సులు చూపించి అధికారులుప్రశ్నలు అడిగి సమాధానం రాబట్టే ప్రయత్నం చేశారు. సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపులు వెనుక ఎవరెవరూ ఉన్నారు అనే కోణంలో పోలీసులు ప్రశ్నలు సంధించారు. సత్యవర్ధన్‌ను హైదరాబాద్ నుంచి విశాఖకు తీసుకుని వెళ్ళినప్పుడు ఎవరెవరు ఉన్నారని పోలీసులు ప్రశ్నించారు. అనంతరం. వైద్య పరీక్షలు నిమిత్తం కృష్ణలంక పోలీసు స్టేషన్ నుంచి జీజీహెచ్‌కు తరలించారు. వల్లభనేని వంశీని కిడ్నాప్, బెదిరింపుల కేసులో అరెస్ట్ చేసిన విషయం విదితమే. కాగా, వల్లభనేని వంశీ రిమాండ్‌ను మార్చి 11వ తేదీ వరకు పొడిగించింది కోర్టు.. వంశీ సహా నిందితుల రిమాండ్ పొడిగించారు. ఈ క్రమంలో వంశీతో పాటు మరో ఇద్దరిని పోలీసులు మూడు రోజులు కస్టడీలోకి తీసుకున్నారు. అతనిపై మరో రెండు కేసులు నమోదు చేశారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో రైతులకు ప్రభుత్వం అందించిన పరిహారం అందించకుండా 128 మంది రైతులను మోసం చేయడంపై కేసు నమోదు చేశారు. అలాగే తెలప్రోలుకు చెందిన శ్రీధర్ రెడ్డి వివాదం సెట్టిల్మెంట్‌లో పొలం రిజిస్ట్రేషన్ చేయిస్తానంటు భూమిని కబ్జా చేసినందుకు వంశీ ఆయన అనుచరులుపై మరో కేసు నమోదు అయింది. సీట్ ఏర్పాటు తరువాత నిన్న ఒక్క రోజే గన్నవరం నియోజకవర్గంలో వంశీ ఆయన అనుచరులుపై మొత్తం మూడు కేసులు నమోదు నమోదయ్యాయి. వంశీపై నమోద్కైన కేసుల అన్ని సీట్‌కు ఇవ్వాలని పోలీస్ ఉన్నతాధికారులు నిర్ణయించారు. మరోవైపు వంశీ మూడు రోజుల కస్టడీని రద్దు చేయాలని కోరుతూ కోర్టులో మంగళవారం మెమో దాఖల్కెంది. నిందితుల తరఫు న్యాయవాది తానికొండ చిరంజీవి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ న్యాయస్థానంలో ఆ మెమో దాఖలు చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం నిందితులను విచారించే ప్రదేశం ముందుగా వారి తరఫున న్యాయవాదులకు తెలియజేయాలని, విచారణ సమయంలో మూడు నుంచి నాలుగుసార్లు నిందితులతో న్యాయవాదులు మాట్లాడుకునే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ విషయాలను దర్యాప్తు అధికారులు తమకు తెలియజేయలేదని, అందువల్ల పోలీసు కస్టడీని రద్దు చేయాలని కోరారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com